ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం॥కి	4-00
(100 అం 12 నెలలు		3 00
కంపెనీలు షేర్హోల్డర్లు కోర్టు నోటీసులు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 113 :: సికిందరాబాద్, 23-1-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

తృతీయ ప్రణాళికా కాలంలో పోచంపాడుప్రాజెక్టు పనిప్రారంభం

రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై సమాచారశాఖామంత్రి శ్రీరంగారెడ్డి వెల్లడి

హైదరాబాదు, జనవరి 22

గోదావరి నదిమీద పోచంపాడు ప్రాజెక్టును నిర్మించేపని తృతీయ ప్రణాళికా కాలంలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ప్రకటించారు.

నగరంలో వారంరోజులనుండి జరుగుతున్న ప్రణాళికా వారోత్సవాలు నేటితో సమాప్తమైనాయి. ఆంధ్రయువతీమండలిలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన నేడు జరిగిన ఆఖరురోజు బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రణాళికలమూలంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని సమీక్షించారు.

వచ్చే ప్రణాళికలో వంశధార ప్రాజెక్టు పనికూడా ప్రారంభించాలని, నాగార్జునసాగరు ప్రధమదశను పూర్తిచేసి పొలాలకు నీరు వదలాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు కూడా ప్రణాళికామాత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికలో నాగార్జునసాగరుకు 45 కోట్లరూపాయలు కేటాయించారు. మరో పదకొండు కోట్లు చేర్చితే గాని దీని మొదటిదశ పూర్తికాదు. తక్కువ ప్రాధాన్యంకల తడితర అభివృద్ధి పనులను మానుకుని అయినా తృతీయప్రణాళికాంతానికి నాగార్జునసాగరు మొదటిదశ పూర్తిచేయడానికే ప్రభుత్వం సంకల్పించిందని ప్రణాళికా మంత్రి స్పష్టంచేశారు.

గ్రామపంచాయతీలు స్థానిక పరిపాలనను వికేంద్రీకరణం చేయడంలోనూ, గ్రామీణ విద్యుత్సరఫరా పథకాలతోను రాష్ట్రం సాధించిన ఆమోఘప్రగతిని ప్రణాళికామంత్రి ప్రస్తుతించారు. తృతీయ ప్రణాళికా కాలంలో శ్రీశైలం జలవిద్యుత్ ప్రణాళికను పూర్తిచేసి, మరిన్నిగ్రామాలను విద్యుదీకరించడానికి ప్రభుత్వం తలపెట్టిందని ఆయన అన్నారు.

రేడియోప్రసార కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రణాళికామంత్రి కడప, విశాఖపట్టణాల్లో వచ్చే మార్చినెల నుండి రెండు రిలేస్టేషన్లు పని ప్రారంభిస్తాయని, విజయవాడ, కర్నూలు మొదలగు పట్టణాలలో విలేకరులను నియమించి ప్రాంతీయ వార్తలను ఎప్పటికప్పుడు అందించేదుకు, నగరంలో ఆకాశవాణిప్రత్యేక వార్తాప్రతినిధిని నియమించడానికే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయనీ ప్రణాళికా మంత్రి అన్నారు.

ప్రజల సుఖానికి గీటురాయి

ముఖ్యమంత్రి అధ్యక్షోపన్యాసం

ప్రణాళికా పథకాల మీద ఎంత ధనం ఖర్చుపెడుతున్నాము అనేది ప్రధానంకాదు. ప్రజానీకం ఈ పథకాలవల్ల ఏమాత్రంసుఖసంతోషాలను పొందుతున్నారు అనేదే ప్రణాళికా విజయానికి ఏకైకమైన గీటురాయి అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమఅధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

వివిధ రాష్ట్రాలలో పరిశ్రమలను స్థాపించే విషయంలో అసమానతలు వచ్చేప్రణాళికలో తొలగిపోతాయనీ, మన రాష్ట్రం కూడా పారిశ్రామిక రంగంలో సంతృప్తికరమైన ప్రగతిని సాధిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రజలు ప్రణాళికా పథకాలద్వారా సాధించిన విజయాలు ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారాన్ని పొంది ప్రజలలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి 'ప్రచారం' అత్యంత ప్రధానమని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టరు ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

ప్రణాళికా వారోత్సవాల కార్యక్రమ నివేదికను ప్రణాళిక ప్రాంతీయ ప్రచారాధికారి శ్రీ సి. వి. రావు సమర్పించారు. ఈ వారోత్సవాలను జనవరి 14 న రాష్ట్ర గవర్నరు శ్రీ బీంసేన్ సచార్ ప్రారంభించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, హరికథలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు ఈ వారోత్సవాల సందర్భంలో నిర్వహించారు. వివిధ పోటీలలో బెగ్గిస వారికి ముఖ్యమంత్రి నేడు బహుమతి ప్రదానం చేశారు.

భారత ప్రభుత్వ పత్రికా సమాచార అధికారి శ్రీ హరణూ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

అలహాబాద్, జనవరి 21

ఈ నెల 23 వ తేదీనుంచి 24 వ తేదీ వరకు పోటోగ్రఫీపై అంతర్జాతీయ ప్రదర్శనం ఒకటి ఇక్కడ జరుగుతుందని అలహాబాద్ ఫోటోగ్రఫిక్ సంఘం కార్యదర్శి నేడిక్కడ ప్రకటించారు.

భారత గ్రామీణ జీవనంలో బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ఆసక్తి

రాజస్థాన్ గ్రామంలో రాణి దంపతులకు ఘన స్వాగతం

జయపూర్, జనవరి 22

నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చిన బ్రిటిష్ రాణి దంపతులు రాజస్థాన్ గ్రామం భంక్రోట సందర్శించినపుడు గ్రామీణ సాంఘిక జీవనంలో బ్రిటిష్ రాణి అత్యంతాసక్తిని ప్రకటించింది

గ్రామీణ భారతదేశం రూపురేఖలను బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు తొలిసారిగా సందర్శించినది ఎలిజబెత్‌రాణి పతిసమేతంగా భంక్రోటా గ్రామానికి వెళ్ళినప్పుడు వేలాది గ్రామ ప్రజలు హర్షధ్వానాలతో ముచ్చటగొలిపే రాజస్థానీ సాంప్రదాయకమైన వేష భూషణాలతో వారికి ఘనస్వాగతమిచ్చారు బ్రిటిష్ రాణి ఎలిజబెత్, ఆమె భర్త ఎడింబరో ప్రభువు జనసందోహం మధ్యనుంచి 300 గజాల దూరం నడిచి ప్రజల ఆదరాభిమానాలను కృతజ్ఞతతో స్వీకరించారు

స్థానిక సమాజాభివృద్ధి కేంద్రాన్ని గూడా బ్రిటిష్‌రాణి సందర్శించి అచ్చట ఎర్పాటు చేయబడిన నమూనా ప్రదర్శనను ఎందరం చారు గ్రామ పరిశ్రమల ఉత్పత్తులు ఈ కేంద్రం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి పథకాలు మొదలైన వాటినికూడా వారు సందర్శించారు. ఈ గ్రామంలో 300 కుటుంబాలు ఉన్నాయి. వీరు ఒక సహకార సంఘాన్నికూడా నడుపుతున్నారు. ప్రదర్శనలోని 2 శాలలను, గ్రామంలోని 2 మట్టిఇళ్ళనుకూడా ఆమెచూశారు. రాణి తమ ఇళ్ళలోనికి వచ్చినప్పుడు ఆ గృహిణులు ఎంతో ఆశ్చర్యపడ్డారు. యీ గ్రామీణ ప్రజలస్థితిగతులపట్ల రాణివిశేషాసక్తిని ప్రదర్శించి, వారికి ఉన్నభూమి. దానివల్ల లభించేపంట మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాణికి, గ్రామీణ మహిళలకుమధ్య జరిగిన సంభాషణలలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ దుబాసీగా వ్యవహరించారు. ఎలిజబెత్ ఈ గ్రామంనుంచి తిరిగి వెళుతున్నప్పుడు బాలబాలికలు హర్షసూచకంగా చప్పట్లుకొట్టి జయజయధ్వానాలుచేశారు.

23 రేడియో ఫోటోలు; 41 వేల పదాల తంతులు

ఢిల్లీలో ఎలిజెబెత్‌రాణి కార్యక్రమాలపైవిదేశీపత్రికలకు

న్యూఢిల్లీ, జనవరి 22

బ్రిటిష్‌రాణి ఎలిజెబెత్ తొలిరోజు కార్యక్రమాలకు సంబంధించి 41 వేల పదాల తంతివార్తలు విదేశాలకు వెళ్ళాయి, 23 రేడియో ఫోటోలు వివిధ నగరాలకు ఆరోజున ప్రసారమైనాయి.

రాణి ప్రసంగాలను ప్రసారం చేయడానికి ఆరు సంస్థలు రికార్డు చేశాయి. వాటిలో ఒకటి స్విడ్జర్లాండు అమెరికా 2, బ్రిటన్ 3, ప్రసారాలను రికార్డు చేశాయి, ఈ ఆరు ప్రసారాలకు మొత్తం 190 నిముషాలు పట్టింది.

కంబోడియా ప్రధాని పదవి

అధిపతి సిహనౌక స్వీకరించాలని పార్లమెంటు విజ్ఞప్తి

నామ్‌ఫెన్, (కంబోడియా) జనవరి 22

ప్రధాన మంత్రి పదవిని గూడ స్వీకరించవలసిందిగా కంబోడియా పార్లమెంటు నేడు దేశాధిపతి సరోదమ్ సిహ నౌకను ఏకగ్రీవంగా కోరింది.

ఉభయ సభలు కలసి సంయుక్తంగా నేడు సిహ నౌకను కోరాయి.

ప్రధాని ఫోప్రెవాంగ్ రాజీనామా యిచ్చిన అనంతరం ఎవ్వరూ గూడ ప్రధాన మంత్రిపదవి స్వీకరించడానికి ముందుకు రాకపోవటం వల్ల శ్రీ సిహ నౌక్‌నే ప్రధాని పదవి గూడ స్వీకరించవలసిందిగా కోరుతూ పార్లమెంటు తీర్మానించింది. ప్రధాన మంత్రి పదవి స్వీకరించడానికి సిహ నౌక అంగీకరించే పక్షంలో ఆయనకు సర్వాధికారాలు సంక్రమింప జేయుటకు గూడ పార్లమెంటు నిర్ణయించింది.

వంశధార ప్రాజెక్టు పనికూడ ప్రారంభమౌతుందని ప్రకటన

హైదరాబాదు, జనవరి 22

గోదావరి నదిమీద పోచంపాడు ప్రాజెక్టును నిర్మించేపని తృతీయ ప్రణాళికా కాలంలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ప్రకటించారు.

నగరంలో వారంరోజులనుండి జరుగుతున్న ప్రణాళికా వారోత్సవాలు నేటితో సమాప్తమైనాయి. ఆంధ్రయువతీమండలిలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన నేడు జరిగిన ఆఖరురోజు బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రణాళికలమూలంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని సమీక్షించారు.

వచ్చే ప్రణాళికలో వంశధార ప్రాజెక్టు పనినికూడా ప్రారంభించాలని, నాగార్జునసాగరు ప్రథమదశను పూర్తిచేసి పొలాలకు నీరు వదలాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు కూడా ప్రణాళికామాత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికలో నాగార్జునసాగరుకు 45 కోట్లరూపాయలు కేటాయించారు. మరో పదకొండు కోట్లు చేర్చితే గాని దీని మొదటిదశ పూర్తికాదు. తక్కువ ప్రాధాన్యంకల తడితర అభివృద్ధి పనులను మానుకుని అయినా తృతీయప్రణాళికాంతానికి నాగార్జునసాగరు మొదటిదశ పూర్తిచేయడానికే ప్రభుత్వం సంకల్పించిందని ప్రణాళికా మంత్రి స్పష్టంచేశారు.

గ్రామపంచాయతీలు స్థానిక పరిపాలనను వికేంద్రీకరణం చేయడంలోనూ, గ్రామీణ విద్యుత్సరఫరా పథకాలతోను రాష్ట్రం సాధించిన ఆమోఘప్రగతిని ప్రణాళికామంత్రి ప్రస్తుతించారు. తృతీయ ప్రణాళికా కాలంలో శ్రీశైలం జలవిద్యుత్ ప్రణాళికను పూర్తిచేసి, మరిన్నిగ్రామాలను విద్యుదీకరించడానికి ప్రభుత్వం తలపెట్టిందని ఆయన అన్నారు.

రేడియోప్రసార కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రణాళికామంత్రి కడప, విశాఖపట్టణాల్లో వచ్చే మార్చినెల నుండి రెండు రిలేస్టేషన్లు పని ప్రారంభిస్తాయని, విజయవాడ, కర్నూలు మొదలగు పట్టణాలలో విలేకరులను నియమించి ప్రాంతీయ వార్తలను ఎప్పటికప్పుడు అందించేదుకు, నగరంలో ఆకాశవాణిప్రత్యేక వార్తాప్రతినిధిని నియమించడానికే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయనీ ప్రణాళికా మంత్రి అన్నారు.

15 మణుగుల అపురూప నాణాలు

న్యూఢిల్లీ, జనవరి 22

చరిత్ర ప్రసిద్ధిగాంచిన కుతుబ్‌మీనార్ ప్రాంతంలో ఇంజనీరింగ్ కాలేజి భవనాల నిర్మాణానికి త్రవ్వకాలుజరుపుతుండగా పురాతననాణాలు నేడు బయల్పడ్డాయి. ఇత్తడి, రాగి లోహాలతో ఈ నాణాలు చేయబడ్డాయనీ, వీటిపై అరబిక భాషలో వ్యాతలుఉన్నాయనీ తెలుస్తున్నది. ఈనాణాలఉనికి బయల్పడగానే పోలీసులకు భోగట్టా తెలియజేయబడినది. వెంటనే పోలీసు అధికారులు ఆ ప్రాంతానికి వచ్చిచూశారు, నేటిసాయంకాలం అరుగంటల వరకు జరిగిన త్రవ్వకంపల్ల 15మణుగుల నాణాలు బయట పడ్డాయి. ఈ త్రవ్వకం రేపు కూడా సాగుతుంది.

మూడు ప్రమాదాలలో 144 మంది దుర్మరణం

అమెరికా, బర్మా, ఫిలిప్పయిన్‌లలో జరిగిన విషాద సంఘటనలు

రంగూన్, జనవరి 22

రంగూన్ నించి వకాల్మింగ్యాన్ పట్టణానికి వెళ్తున్న రెండతస్తుల లాంచి నునిగిపోవటంవల్ల కనీసం 50 మందియైనా మరణించి వుంటారని తెలుస్తున్నది.

ఈలాంచిలో,పిలాజల్లాఅంతా 100 మంది ప్రయాణంచేస్తున్నారు కాల్వలలోనే ఒకరాత్రికి లాంచిగుద్దుకొన్నందున యీప్రమాదం సంభవించింది వీలైనంత మందిని రక్షించ డానికి రక్షణదళం నడి అంతా గాలిస్తున్నారు.

మంచుతుఫాన్‌కు 50 మందిబలి

నూయార్కు, జనవరి 21

నిన్న తూర్పు అమెరికాలో భీభత్సాన్ని కలిగించి దాదాపు 50 మందిని బలిగొన్న మంచుతుఫాను, యీవేళ అగ్నేయమూలగా తరలిపోయింది.

'గయా' రెలుప్రమాదం

అదృష్టవశాత్తు మరణాలు లేవు.

గయ, జనవరి 22

తూర్పు రైల్వేలో కురాసీ స్టేషన్ సమీపంలో ఈ ఉదయం రైలు ప్రమాదం సంభవించింది

గయనుంచి మొగల్ సరైవెళ్తున్న 349 నెంబరుగల ప్యాసింజరు, రైలింజను ఎనిమిది పెట్టెలు యిక్కడ 94 మైళ్ళదూరంలో తల్లక్కిందులైనాయి యీప్రమాదానికి కారణమేమో యింకా నిర్ధారణ కాలేదు. ప్రమాదవార్త వినగానే ఇటు గయనుంచి, అటు మొగల్‌సరాయ్ నుంచినహాయగ రైళ్ళు వైద్యబృందంతో హుటాహుటి ప్రమాదస్థలానికి పరుగెత్తాయి.

మూడు రోజులక్రితమే యీ దిన్‌మార్ డివిజన్‌లో మరో రైలుప్రమాదం జరిగింది. ఇది రెండవది వెనకటి ప్రమాదంలో గూడ్సు బండితాలూకు 16 వ్యాగన్లు ఫుల్వారీవద్ద జనవరి 20 తేది పట్టాలు తప్పాయి

3 నావలుమునిగి 44గురి మరణం

మనిలా జనవరి 21

44 మంది ప్రయాణికులు వారికులు గల 3 మోటారునావలు జాడ తెలియకుండా పోయినట్లు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది గత 5 రోజులుగా తుఫానులతో కల్లోలితమైన దక్షిణ ఫిలిప్పైన్స్ తీరంలో ఇవి మునిగిపోయి ఉండవచ్చునని భావించబడుతున్నది

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం రిపబ్లిక్ దినోత్సం సందర్భంగా జనవరి 25 సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళన కార్యక్రమం ప్రసారం జెస్తారు కవుల పద్యాలను వాటిని హిందీలోనికి అనువదించి ప్రసారంజేస్తారు

చలిగాడ్పులకు చైనాలో పంటలకు విపరీతనష్టం

హాంకాంగ్, జనవరి 22

దక్షిణచైనాలో నిక్యాంటంగ్ రాష్ట్రంలోచలిగాడ్పులవల్ల పంటలు విపరీతంగా నష్టపడ్డాయని పెకింగ్ రేడియో నేడు వెల్లడించింది.

జనవరి 17 నుంచి 21 వరకు యీ చలిగాడ్పులు పీచాయని చైనా భాషలో ప్రసారం చేశారు. వివరాలు తెలియ చేయలేదు.

పెకింగ్‌లో కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘ సమావేశ సంతరం నిన్న ఒకప్రకటనలో రెండు సంవత్సరాలనుంచి వరుసగా పంటలు పాడవుతున్నాయి.

అమెరికా విమానం కూల్చివేత

పథేట్‌లావోస్ దళాల చర్య

హాంకాంగ్, జనవరి 22

లావోస్ ప్రభుత్వానికి అమెరికా పంపిన టి-6 విమానాన్ని పథేట్ లావోస్‌దళాలు గత బుధవారంనాడు కూల్చివేసినట్లు "లావోస్ వాణి" లో ప్రసారం చేయబడిందని చైనా వార్తాసంస్థ తెలియచేస్తున్నది. ఈ విధంగా కూల్చివేసిన విమానాలలో ఇది రెండవది.

తూర్పు జర్మనీలో కార్మికులపై కొత్తనిబంధనలు

ఉత్పత్తితక్కువచేసేవారికి శిక్షలు

బెర్లిన్, జనవరి 22

తూర్పు జర్మనీ కార్మికులపై ప్రథమంగా క్రొత్త నిబంధనలు విధించారు. యీ కొత్త శాసనం ప్రకారం తక్కువ ఉత్పత్తి చేసేవారికి శిక్షలు విధిస్తారు.

విధ్వంసక చర్యలను అరికట్టేందుకు యీనిబంధనలు విధిస్తున్నారు.

ఇదివరలో, కార్మికులకు వారి ఉత్పత్తినిబట్టి కాకుండా మామూలుగా జీతాలిచ్చేవారు. ఇప్పుడు వారు చూపించవలసిన ప్రమాణానికి తగ్గితే గండకు సగం జీతం పంతున తగ్గిస్తారు.

కార్మికులకిచ్చే దుస్తులకు నష్టం సంభవించినా, లేక ప్రభుత్వ సంస్థలలోని పనిముట్లకు యంత్రాలకుగాని నష్టంవాటిల్లినా కార్మికులే బాధ్యత వహించి ఆ నష్టాన్ని చెల్లించాలి.

కార్మికుడి నిర్లక్ష్యంవల్ల నష్టం సంభవించిందని పరిశోధనలవల్ల తేలితే, ఒకే నెల జెనిక్‌జీతాన్ని నష్టపోవలసివస్తుంది. బుద్ధిపూర్వకంగా నష్టం కలిగించాలని కలిగించినట్లు విచారణలో తేలితే, వాటి రిపేరు ఖర్చులుకాని లేక కొత్తపని ముట్లు ఖర్చుకాని, కొత్త దుస్తుల ఖర్చుకాని కార్మికుడే భరించుకోవాలి.

ఈ కొత్త నిబంధనల ప్రకారం కార్మికులు ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడికిపడితే అక్కడికి ఉత్తరువు లివ్వగానే వెళ్ళి, పనిని అప్పగిస్తే ఆపని చేయటానికి సిద్ధంకావాలి.

ఈ నిబంధనలప్రకారం ఉత్పత్తిని బట్టి జీతం ఉంటుంది. దీనినే పూర్వం యూనియన్లు 'పెట్టుబడిదారీవిధానం' అని అనేవారు. ఇదే పీస్‌రేటు పద్ధతి.

కార్మిక సంఘాలకు యీకొత్త నిబంధనలు పోపలిస్టు పాలకులు గాటెర్కొంటున్నారు. ప్రణాళికను పూర్తిచేయటానికి అధికోత్పత్తి చేయటమే వీటివిధి.

సగటున ప్రతి కార్మికుడు 10 శాతం ఉత్పత్తిని అధికం చేయాలని కఠినంగా శాసించడంవల్లనే 1953లో తూర్పు జర్మనీలో కార్మికుల తిరుగుబాటు జరిగిందన్న విషయాన్ని పరిశీలకులు జ్ఞప్తి చేస్తున్నారు.

ప్రచ్ఛన్నయుద్ధం తెచ్చిపెట్టేలాభం

ఏటా 2375కోట్ల రూపాయలు

బెర్కిలీ, (కాలిఫార్నియా) జనవరి, 22

ప్రచ్ఛన్నయుద్ధము, ప్రపంచ ఉద్రిక్తత అమెరికాకు యేటా 500 కోట్ల డాలర్ల లాభం తెచ్చిపెడుతున్నదని నోబుల్ బహుమతి గ్రహీత డాక్టర్ లీనస్ పాలింగ్ ఒక బహిరంగసభలో ప్రకటించాడు. వాణిజ్య వర్గాల వైఖరిపై ప్రచ్ఛన్న యుద్ధం తెచ్చిపెట్టే యీ అధిక లాభాల ప్రభావం వారికి తెలియకుండానే పడుతుందిద వారన్నారు,

కేంద్ర విశ్వకళా పరిషత్తు అధ్యాపకుల కొత్తవేతనాలు

ఏప్రియల్ నుంచిఅమలులోకి రానున్నసూచన

న్యూఢిల్లీ, జనవరి 21

వచ్చే ఏప్రియల్ నించి కెంద్రపాలిత ఢిల్లీ, వారణాశి, అలిఘర్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచ నున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

కళాశాల ప్రధాన అధ్యాపకులు, ఆచార్యులకు 700 రూపాయలతో ప్రారంభమై 1100 రూ. వరకు పెరుగుతుంది. లెక్చరర్లకు 400 నుంచి 800 రూపాయల వేతనం ఉంటుంది. రాబోయే ఏప్రిల్ నెలవరకు కనుక పత్యంఅంటూ పేరుఉండదు.

వేతనాలు యీ విధంగా సవరించాలని ఇటువల మైసూరులో సమావేశమైనపుడు నిర్ణయించారు.

విశ్వభారతి అధ్యాపక బృందం వేతనాల విషయంలోకూడ త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది.

ఇవుడు ఆయా ఉపాధ్యాయులకు కడుపుమత్తెంతోకూడా కలిపి మొత్తంగా జమచేయడానికన్నా ఒక ఇంక్రిమెంటుతో వారికి ఈ హెచ్చుజీతాలు లభిస్తాయి. ఇతర ఈ వేతనాలు ఇంకా పెరిగాయి. ఇతర సాంకేతిక అధ్యాపకులందరికి వర్తించవచ్చు. వారి వేతనాలు విడివే సంబంధిత వారణాసి వైద్యకళాశాల అధ్యాపక బృందానికి కూడా ఢిల్లీ వైద్యకళాశాలలోవలెనే జీతాలుంటాయి.

మూసంస్కరణ శాసనాలు ఆహార ఆర్థిక సమస్యలను పరిష్కరించలేవు

అంతర్జాతీయార్థిక వేత్తల సదస్సులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

పూనా, జనవరి 22

భూస్వామ్యాన్ని పరిమితం చేస్తూ, భూసంస్కరణల శాసనాలు చేసినందువల్ల, ఆహార సమస్యగాని, ఆర్థిక సమస్యలు గాని పరిష్కారం కావని, పంపకానికి అదనంగా లభ్యమయే భూమి దేశంలోని అనేక మంది భూమిలేని రైతులకు చాలదని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు వివరించారు.

గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు జనం తరలి పోవటం వల్ల గూడా అలా వలస పోయిన వారందరికి ఉత్పాదక పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తే తప్ప, సమస్య పరిష్కృతం కాదని, భారత దేశంలో వ్యవసాయ పారిశ్రామిక రంగాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధిపరచట మొక్కటే ఈ సమస్యకు పరిష్కార మార్గమని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

"ఆర్థికాభివృద్ధి కలల వివిధ మార్గాలు" అనే విషయంపై వారం రలోజుపాటు ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ ఆర్థిక వేత్తల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ చవాన్ దేశ, ఆర్థికాభివృద్ధికి 'ప్రణాళికా బద్ధమైన ప్రగతి అత్యావశ్యకమని పేర్కొన్నారు.

అంతకుముందు గోఖలే ఆర్థిక శాస్త్రాధ్యయన సంస్థ డైరెక్టరు ప్రొఫెసర్. ఆర్. గాడ్గిల్ తమస్వాగతోపన్యాసంలో బడుగుజీవుల శ్రేయోతర ఆర్థికాభివృద్ధిపైనదే ప్రపంచ శాంతి ఆధారపడి ఉందని పేర్కొన్నారు.

ధ్వనికంటె మూడింతలు వేగంపోయే విమానాలు

పరిశోధనలకు 1600 కోట్లు

మధురై, జనవరి 22

ధ్వని కంటె మూడింతలు వేగంగా పరుగెత్తే విమానాలు తయారౌతున్నాయి యానారు.

ఉత్పత్తికి సంబంధించిన పరిశోధనలకు రు 1600 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ పి.సి. లాల్ అన్నారు.

గాలిలో ఎగిరే విమానాలను కూల్చివేయడానికి క్రిందినించి కాల్పులు జరిగినా ఆ గురి తప్పించుకొనే మార్గోపాయాలు గురించి పరిశీలించేందుకు ఏప్రిల్‌లో నిపుణుల సమావేశం అమెరికాలోజరుగనున్నది.

దేశసేవకు సదాసిద్ధం

(o)

ప్రిన్స్‌ముకరంజా ప్రకటన

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు జనవరి 21

ఆక్స్‌ఫర్డు విశ్వకళాపరిషత్తులో అభ్యసించిన విజ్ఞానాన్ని దేశోపయోగం కోసం అనువైన పనిలోఉండి వినియోగించడానికి నేనుసర్వదా సంసిద్ధుడనని నేడు ప్రిన్స్ మోకరంజా ఇక్కడ ప్రకటించారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో హైదరాబాదు ఆర్టు అకాడమీ ప్రదర్శన సంఘం వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ మొకర్రంజా ప్రదర్శనల వల్ల జాతీయ అంతర్జాతీయ సామరస్యం సాధ్యమని పేర్కొన్నారు.

ఈ ప్రదర్శనకు దేశంలోని 150 మంది చిత్రకారులు 417 చిత్రాలను పంపించగా ఎంపిక సంఘం వారు 117 చిత్రాలను ప్రదర్శనకు ఎన్నుకున్నారని, సమకాలిక కళాకారుల చిత్రాలను ఖరీదు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 3000లు మంజూరు చేసిందని, తమ నివేదికలో శ్రీ వి. మధుసూధనరావు పేర్కొన్నారు

లావోస్ కల్లోలం:

దక్షిణ రాష్ట్రాలలోనికి ఉత్తర వియత్నాం సైనికదళాల ప్రవేశం

సమాచార శాఖామంత్రి బౌవన్‌నారసింగ్ ప్రకటన: పర్యవేక్షకసంఘం

విషయంలో రష్యాకు బ్రిటన్ ప్రతిపాదనలు

వియేంటియేన్, జనవరి 21

3000 వేల మంది ఉత్తర వియత్నాం సైనికులు లావోస్ దక్షిణ రాష్ట్రాలలోని ఖేట్, సరవానేలలోనికి ప్రవేశించినట్లు లావోస్ సమాచార శాఖామంత్రి బౌవన్ నారసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ సైనికులకు రెండు విమానవిధ్వంసక శతఘ్నులను, ఇతర ఆయుధాలను రష్యన్ ఇల్యూషియన్ విమానాలు పెరాచ్యూట్లద్వారా అందజేశాయనికూడా ఆయన పేర్కొన్నారు. ఈ సైనికులతో తమ దళాలకు ఇంతవరకు సంఘర్షణ జరగలేదనికూడా ఆయన వెల్లడించారు.

పశ్చిమ క్వెంగ్‌కాంగ్ రాష్ట్రంలోని కీలకమైన ఫకానే అనే ప్రదేశంవద్ద విప్లవదళాలకు, ప్రభుత్వ దళాలకు మధ్య పోరాటం సాగుతున్నదని ఆయన వివరించారు. నిన్న రాత్రి తిరుగుబాటుదారులు అక్కమించిన భూభాగం అనే ప్రాంతాన్ని ప్రభుత్వదళాలు తిరిగి స్వాధీనంచేసుకున్నాయనీ అక్కడ తీవ్ర పోరాటం సాగుతున్నదనీ ఆయన వెల్లడించారు

రష్యాకు బ్రిటన్ ప్రతిపాదనలు

మాస్కో, జనవరి 21

లావోస్‌లో తిరిగి శాంతిని నెలకొల్పడానికి అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘాన్ని తిరిగి సమావేశపరచే విషయంలో బ్రిటన్ రష్యాకు నిర్దుష్టమైన ప్రతిపాదనలు చేసినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది

బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్సు ఈ ప్రతిపాదనలను రష్యా ప్రథమ ఉప విదేశాంగమంత్రి వాసిలీకు క్వెట్సోవ్‌కు స్వయంగా వెల్లడించారు.

"ఉత్తర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపిన మీదట బ్రిటన్ ఈ ప్రతిపాదనలను రూపొందించిన విధి తెలుస్తున్నది లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని తక్షణమే సమావేశపరచాలన్నదే బ్రిటన్ ప్రతిపాదనలలోనే ప్రధాన విషయమని తెలుస్తున్నది

[illegible] సమావేశ రాజ్యాలు తిరిగి సమావేశ పరచాలన్న [illegible] బ్రిటన్ అంత ప్రాధాన్యత [illegible] లేదని కూడా తెలుస్తున్నది

బెల్జియంసమ్మెకు సోమవారం స్వస్తి

సోషలిస్టు కార్మిక నాయకుల అత్యవసరసభ నిర్ణయం

నామూర్, జనవరి 21

నేటికి 32రోజులనుంచి తమ అధ్వర్యాన జరుగుతున్న సమ్మెను సోమవారంనుంచి విరమించాలని నేడిక్కడ సమావేశమైన సోషలిస్టు కార్మిక నాయకులు నిర్ణయించారు.

మరొకరకంగా ఆందోళన కొనసాగించనున్నట్లుకూడ వీరు ప్రకటించారు

అల్జీయర్సులో బాంబులు పేలి 7 గురి మృతి

అల్జియర్సు, జనవరి 21

అల్జియర్సు నగరంలోని రెండు బేకర్ కొట్లలో నేడు బాంబులు పేలి ఇద్దరు యూరోపియన్ మహిళలతో బాటు మొత్తం 7 గురు మరణించారు మరో 24 గురికి గాయాలు తగిలాయి గాయాలు తగిలినవారిలో 20 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది

చనిపోయినవారిలో ఒక బేకరీ యజమానురాలు సైనిక పోలీసు భార్య అమె కొడుకూ ఉన్నారు.

పోలండ్ నౌకపై ప్రెంచినౌక కాల్పులు

వార్సా, జనవరి 21

మధ్యదరాసముద్రంలో 'ట్రేలివా' అనే తమ దేశపు నౌకపై ఫ్రెంచి యుద్ధనౌక ఒకటి కాల్పులు జరిపినట్లు పోలిష్ వార్తాసంస్థ నేడిక్కడ ప్రకటించినది

జవాబు లివ్వటంలో శ్రీ నెహ్రూ ఆదర్శం

అహమ్మదాబాద్ జనవరి 21

తనకు వచ్చిన ఉత్తరాలకు ప్రధాని నెహ్రూ వెంటనే జవాబు వ్రాస్తారనీ, ఈ విషయంలో అంతా ఆయన ఆదర్శాన్ని అనుసరించాలనీ ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా పార్టీ కార్యకర్తల సభలో నేడు అన్నారు.

"ఈ విషయంలో మీకు అనుమానంఉంటే శ్రీనెహ్రూకు ఒక లేఖ వ్రాసి చూడండి 48 గంటలలో మీకు జవాబు వచ్చి తీరుతుంది" అని ఆయన అన్నారు గుజరాత్ పి యస్ పి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ సభ్యుల జాబులకు కొన్ని పార్టీ కార్యాలయాలు వెంట వెంటనే జవాబు లివ్వనందుకు ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు

తున్నారు

శ్రీ గిబెంగా ప్రభుత్వప్రతినిధులు ఇందుకు జవాబుగా "మీరు శ్రీ లుముంబాను విడుదల చేయించడానికి ఇంతవేగంగా, ఇంత గట్టిగా పనిచేశారా?" అని ప్రశ్నిస్తున్నా తెలుస్తున్నది.

సమితి మధ్యవర్తిత్వ సంఘం ఈ వేళ తిరిగి న్యూయార్కు వెళ్ళిపోవలసింది. కాని, పరిస్థితులు క్షణక్షణం వక్రిస్తున్నందువల్ల మరికొంతకాలం కాంగోలోనే వుండాలని నిశ్చయించింది.

కాంగోలో బాధితులకు రెడ్‌క్రాస్ సమాఖ్యసాయం

జెనీవా, జనవరి 21

కాంగోలో కరువు వాతబడిన ప్రజలకు, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘాల సమాఖ్య వారు రోజుకు 40 టన్నుల ఆహారము, 30 టన్నుల ఆహార ధాన్యాలు విమానాల ద్వారా సరఫరాచేసి అదుకుంటున్నది

క్యూబా కొందరిశీకులు

ఈ సంవత్సరం కూబా నుంచి 150 వేలమంది అమెరికాకు కొందరిశీకులుగా వచ్చారు. అందువల్ల అమెరికా ఒక నూతన సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది వారికి కూడా రెడ్‌క్రాస్ సహాయ పడాలని విజ్ఞప్తులు వస్తున్నట్లు సమాఖ్య కార్యదర్శి నేడు ప్రకటించారు.

భద్రతాసంఘ సమావేశం ఏర్పాటుచేయాలని సూచన

న్యూయార్కు, జనవరి 21

ఈ మధ్య కాసాబ్లాంకాలో జరిగిన ఆఫ్రికారాజ్యాల శిఖరాగ్ర సమావేశములో కాంగో పరిస్థితిని భద్రతా సంఘం మరో సారి పరిశీలించాలని కోరారు.

కాసాబ్లాంకా రాజ్యాలనుకూడా ఈ సమావేశంలో పాల్గొనివ్వాలని మాలి తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఈసారి భద్రతాసంఘ సమావేశానికి ఐక్యఅరబ్‌రిపబ్లిక్ అధ్యక్షతవహిస్తుంది. ఈ చర్చలలో ఇతర రాజ్యాలనుకూడా, ఓటింగుహక్కు లేకుండా పాల్గొననివ్వవచ్చు.

లుముంబా రక్షణపట్ల ఆందోళన

ఐక్యరాజ్యసమితి, జనవరి 21

నేటి కాంగో సలహాసంఘ సమావేశంలో, ఆఫ్రేషియన్ రాజ్యాలన్నీ పదవీభ్రష్టుడైన లుముంబా లేకుండా, కాంగోపై జరిపే మధ్యవర్తి సంప్రదింపులేవీ ఫలప్రదం కావన్నాయి. లుముంబా రక్షణ విషయమై వారంతా ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ సమావేశాన్ని హామర్‌షెల్డ్ ఏర్పాటుచేశారు. ఇదే సమయంలో సమితి మధ్యవర్తిత్వ సంఘానికి లుముంబాను కలుసుకొనే అవకాశాన్ని కటాంగా అధ్యక్షుడు షోంబే నిరాకరించినట్లు వార్తలు వచ్చాయి.

లుముంబాను న్యాయవిచారణ చేయిస్తాం

(0)

అంతేగాని విడుదల చేయబోమని ప్రధానాధికారి బొంబోకో ప్రకటన

లియోపాల్డువిల్లి, జనవరి 21

"స్పష్టంగా జైలులోవున్న శ్రీ లుముంబాను న్యాయశాస్త్ర ప్రకారం అన్ని హామీలతోను, విచారణ జరిపిస్తాము. ఇందుకు ప్రత్యేకంగా న్యాయమూర్తులను, విచారణవ్యవస్థను నిర్మించవలసివుంది. గనుక, త్వరగా జరిగే పనికాదు. సమితి సూచించినట్లు శ్రీ లుముంబాను విడుదల చేసేదిలే"దని బొంబోకో ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షెల్డు "శ్రీలుముంబాను వెంటనే విడుదల చేయాలి" అంటూ కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబేకు పంపిన లేఖకు కాంగో అధ్యక్షునిచే నియమితులైన పాలనాధికారుల సంఘ అధ్యక్షులు శ్రీ బొంబోకో పత్రికావిలేకరులను సమావేశపరచి, ఈ ప్రకటనద్వారా సమాధానం ఇచ్చారు

"శ్రీ లుముంబాయే కాంగోలోని న్యాయవిచారణ వ్యవస్థను ఛిన్నాభిన్నంచేసి వేశారు ఇప్పుడాయన విచారణకైనా ప్రత్యేకవ్యవస్థనేర్పాటు చేయాలి" అనికూడా బొంబోకో వివరించారు

కిపూ రాష్ట్రంలో శ్రీ లుముంబా అనుయాయులు యూరోపియనులను హతమారుస్తున్నారని బులావు వద్ద ముగ్గురి మృత కళేబరాలు విపరీతగాయాలతో దొరికాయని బొంబోకో అన్నారు

ఒక అమెరికన్ బందాన్ని దుండగులు నిర్బంధించి సమూహత్యానం చేయించారని కూడా బొంబోకో అన్నారు.

స్టాన్లీ విల్లీ పరిస్థితి

శ్రీ లుముంబా ప్రమతి పైరికులు యిప్పుడు నిర్బంధించిన 12 మంది బెల్జియులను రోడు పెద్దపెద్ది మొత్తాలో సొమ్ము చెల్లించిన తరువాత విడుదల చేశారు వెంటనే మరికొందరు బెల్జియులను అరెస్టు చేశారు

శ్రీ లుముంబాను స్టాన్‌విల్లినుంచి కటాంగా జైలుకు మార్చినందుకు ప్రతీకారంగా బెల్జియనులపై ఇలాటి చర్యలు తీసుకుంటున్నామని ఆ సైనికులు అంటున్నారు. ఈ విధంగా బెల్జియను వ్యాపారులను, పౌరులను అరెస్టుచేసి, పెద్దపెద్ద మొత్తాలలో ధనం తీసుకుని విడుదల చేయడంద్వారా ఇప్పటికి 5 లక్షలు ప్రాంకులు సంపాదించారని తెలుస్తున్నది.

ఈ వేళ డబ్బు చెల్లించి విడుదలైన వారి శరీరాలనిండా దెబ్బలున్నాయని లియోపాల్డ్‌విల్లీ ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి

సమితి ప్రతినిధులు ఈ చర్యలకు ఎప్పటికప్పుడు నిరసన తెలుపుతూ, ఈ చర్యలను విరమింపజేయాలని శ్రీ గిబెంగా ప్రభుత్వానికి నచ్చ జెబుతున్నారు

గండ్రాయిఇనుపరాయి టెండర్ల వ్యవహారం

రిట్ దరఖాస్తుకు హైకోర్టు అనుమతి: డైరెక్టర్ ఉత్తరవు నిలుపుదల

హైదరాబాద్, జనవరి 21

కృష్ణా ఖమ్మం జిల్లాలలో ఇనుపరాయి గనుల త్రవ్వకం నిమిత్తం పిలిచిన టెండర్ల విషయంలో కొన్ని షరతులను విధిస్తూ ఆంధ్రప్రదేశ్ గనులు భూగర్భశాఖ డైరెక్టరు చేసిన ఉత్తరువును సవాలుచేస్తూ రాజ్యాంగంలోని 226 వ ఆర్టికల్ క్రింద దాఖలు చేయబడిన ఒక రిట్‌దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి నేడు అమోదించారు.

కోర్టులో దరఖాస్తు చేసిన వారికి కూడా టెండర్లు దాఖలు చెయ్యాలని ఉన్న డైరెక్టరు షరతులు విధించాలని భావించారు డైరెక్టరు విధించిన షరతుల ప్రకారం టెండర్లను పరిశీలించి నిర్ణయించకుండా ఉత్తరువు చెయ్యాలని దరఖాస్తు దారులు అభ్యర్థించారు 1954-57 సంవత్సరాల మధ్య 75 వేల టన్నుల ఖనిజాన్ని త్రవ్వినవారే టెండర్లు దాఖలు చేయాలని షరతు విధించడం జరిగినదనీ, ఈ షరతులను అమలుచేస్తే ఒక వర్గంవారికి టెండర్లు వంపే సౌకర్యం కలుగుతుందని వీరు పేర్కొన్నారు ఇది ప్రజలలో ఒకరికి మరొకరికి మధ్య విచక్షణ చూపినట్టు కాగలదు కనుక రాజ్యాంగం లోని 14 వ ఆర్టికల్‌కు భంగకరమని దరఖాస్తుదారులు వాదించారు.

ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలు లోగడనే సంప్రదాయంగా ప్రకటించబడిన విషయం పాఠకులకు విదితమే

ఈ టెండర్ల వ్యవహారంలో గనుల శాఖ డైరక్టరు ఎటువంటి చర్యలు తీసుకోనకుండా న్యాయమూర్తి 'స్టే' ఉత్తరువును కూడా జారీ చేశారు.

ఖమ్మం, కృష్ణా జిల్లాలలో ఇనుపరాయి త్రవ్వకానికి టెండర్లను పిలుస్తూ డైరెక్టరు లోగడ పత్రికలలో ప్రకటనచేశారు టెండరు దాఖలుచేసే వారికి ఈ త్రవ్వకం వ్యవహారంలో పూర్వానుభవం కృషి అవసరమనీ, 1954 57 సంవత్సరాల కాలంలో వారు 75 వేల టన్నుల ఖనిజాన్ని త్రవ్వినవారై ఉండాలనీ డైరెక్టరు పేర్కొన్నారు టెండర్లు 1961 జనవరి 17 వ తేదీలోగా దాఖలు చెయ్యాలని కూడా ఆయన ప్రకటించారు దరఖాస్తుదారుల తరఫున న్యాయవాదులు శ్రీయుతులు టి లక్ష్మయ్య, టి దనుర్భాణుడు గార్లు హాజరైనారు.

పశ్చిమగోదావరిలో భారత సర్వోదయ సమ్మేళన

ఆహ్వానసంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, జనవరి 21

వచ్చే ఏప్రియల్ 18,19, 20 వ తేదీల్లో ఉంగుటూరులో జరిగే అఖిల భారత సర్వోదయ సమ్మేళన మహాసభలలో పాల్గొనే నిమిత్తం రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, శ్రీ నెహ్రూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, తదితర ప్రముఖ నాయకులు రానున్నారని శ్రీ ప్రభాకర్‌జీ వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయంలో 19 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ వై. యమ్. నర్దార్ ఖాన్ అధ్యక్షతను జరిగిన అధికార, అనధికారుల సమావేశంలో సభలకు చేయవలసిన ఏర్పాట్లుగురించి నిర్ణయాలు చేశారు. ఈ క్రిందివారితో ఆహ్వానసంఘం ఏర్పడింది. అధ్యక్షులు శ్రీ ప్రభాకర్‌జీ. ఉపాధ్యక్షులు, కోశాధికారి, శ్రీ మూర్తిరాజు, సభ్యులు శ్రీయుతులు వీరమాచనేని వెంకట నారాయణ, ఆర్. కె. రామలింగారెడ్డి, కేశవరావు యమ్. లక్ష్మీనారాయణ, డాక్టర్ రాజశేఖరరావు శ్రీ యమ్. బాపనీడు గారలు.

ఈ మహాసభలకు 6 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, 10 వేల మంది ప్రతినిధులు రాగలరని అంచనా వేయబడుతున్నది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహయంతో సర్వోదయ ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయనున్నారు. రవాణా సౌఖర్యాలు, వసతి ఏర్పాట్లు భారీ ఎత్తున జరపడానికి చూస్తున్నారు. ఈ సందర్భంలో ఉంగుటూరు-చేబ్రోలు మధ్యవున్న 150 ఎకరాల అడవి భూములన్ని నరికివేయ బోతున్నారు. ప్రభుత్వ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలుండగలవని శ్రీ నర్దార్‌ఖాన్ హామీ ఇచ్చారు. ఈ మహాసభలు పశ్చిమ గోదావరి జిల్లాలో జరగడానికి శ్రీ మూర్తిరాజు పట్టుదలే ముఖ్యకారణం.

ప్రజాభీకా వారోత్సవాల సందర్భంగా జాతీయ కృషిశిక్షణా పథకం వారు ఏర్పాటు చేసిన పరేడులో దాదాపు 8 వందలమంది బాలబాలికలు పాల్గొన్నారు.

లియోపాల్డ్‌విల్లీలో తెల్లవారిపై దౌర్జన్యాలు

లియోపాల్డ్‌విల్లీ జనవరి 21

యూరోపియన్లు - వీరిలో అధిక సంఖ్యాకులు బెలియన్లు - 60 మంది లుముంబా అభిమానులు కంచుఘాట్ స్టాన్‌విల్లీలో సమితి అధికారుల శరణుజొచ్చారు తిరిగి ఇక్కడి పరిస్థితి తెల్లవారలను భయభ్రాంతులను జేస్తున్నది చాలామంది స్థానికులు ఇక్కడ నుండి పారిపోతున్నారని సమితి ప్రతినిధి ఒకరన్నారు

లుముంబా అభిమానులు 500 000 బెల్జియం ఫ్రాంకులు రుసుము చెల్లించిసమీదట 12 మంది బెల్జియన్లను విడుదల చేశారు ప్రాటిన్ లుముంబా జైలు మార్పుకు అగ్రహించిన ఆయన అభిమానులు యీ విధంగా జేశారు

ఐసెన్‌హోవర్ స్వగ్రామ ప్రయాణం

వాషింగ్‌టన్ జనవరి 21

అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ 8 సంవత్సరాల పదవీకాలానంతరం 'వైట్ హౌస్'ను వదలి సాధారణ పౌరుడుగా జిట్స్‌బర్గులోని స్వగృహానికి నిన్న వెళ్ళిపోయాడు

నిన్న, కెన్నెడీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసినప్పిమ్మట ఐసెన్‌హోవర్ కుటుంబంవారు నూతన ప్రభుత్వమిచ్చిన విందులో పాల్గొన్నారు.

బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ఆదాయం

లండన్, జనవరి 22

సెప్టెంబరు 30 1960తో అంతమయే గెండు సంవత్సరాలలోను బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టి ఆదాయం రు 73 వేల పౌన్లకు కొద్దిగా అధికంగా ఉన్నది క్రిందటి ఆదాయం 21 వేల పౌన్లు ఖర్చులు ద్వారాను, 24 వేల పౌన్లు విరాళాలు, పార్టీనిధులు మొదలైనవాటి ద్వారాను వచ్చింది.

పార్టీ సారస్వతం అమ్మకం ద్వారా 22వేల పౌన్లు లభించింది ప్రింటింగ్ ఖర్చులు 24 వేలపౌన్లు అయింది.

స్వాతంత్ర్య స్వర్ణలేఖిని

పశ్చిమజర్మనీ, జనవరి 21

టర్కీ వార్తాపత్రిక "హతన్" డైరెక్టర్ శ్రీ అహ్మాట్ ఎమిన్ యామర్‌కు ప్రప్రథమ "స్వాతంత్ర్య స్వర్ణలేఖిని" బహూకరించడానికి అంతర్జాతీయ పత్రికా సంపాదకుల సంఘ కార్యవర్గం నిశ్చయించింది

ఈ బహుమతిని గత సంవత్సరమే ప్రారంభించాడు నవ్వేమే నెలలో ఈ బహుమతిని శ్రీ యామన్ స్వీకరిస్తాడు

నిష్పాక్షిక విమర్శనలతో పత్రికా స్వాతంత్ర్య రక్షణకు ఆరేళ్లు అయిన జైలుకు కూడా వెళ్ళారు

అమెరికా నూతన విధానం

క్యూబా ప్రధాని ప్రకటన

హవానా, జనవరి 21

అమెరికా క్యూబా వివాదంలో పరిస్థితి కోంతగా మెరుగుపడే అవకాశం కనిపిస్తోన్నది అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ పదవీస్వీకరణోపన్యాసంలో కొంతసమరసధోరణి ధ్వనిస్తున్నదనీ కొన్ని నిర్దిష్టదృక్పథాలను శ్రీ కెన్నడీ వెల్లడించినట్లు క్యూబా ప్రధాని ఫిడెల్‌కాస్ట్రో లక్షమంది సైనికులను ద్దేశించి మాట్లాడుతూ అన్నాడు

ఐతే ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు అభివృద్ధిపరచేవిషయంలో ఈ సారి అమెరికా వైపునుంచి ప్రతిపాదనలు జరుగవలసివుంటుందని ఆయన అన్నారు

అమెరికా-రష్యా సంబంధాలు

జాన్ కెన్నెడీ రష్యా అధ్యక్ష ప్రధానుల సందేశం

మాస్కో జనవరి 21

"మన ఉభయులకృషి ఫలితంగా రష్యా-అమెరికాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడగలవ"నే ఆశాభావాన్ని అమెరికా నూతన అధ్యక్షుడు జాన్ కెన్నెడికి రష్యా ప్రధాని క్రుశ్చేవ్, అధ్యక్షుడు బ్రెజ్నేవ్‌లు పంపిన సందేశములో వెల్లడించారు

అంతర్జాతీయ పరిస్థితిలోనే సత్వరి మార్పులు ఏర్పడగలవనికూడా వారు ఆశించారు.

పూనా, జనవరి 21

నేడిక్కడ 5లక్షల ఖర్చుతో కట్టబడిన కొత్త విద్యార్థివసతి గృహాన్ని ప్రారంభిస్తూ మహారాష్ట్ర గవర్నరు శ్రీ ప్రకాశ్ లాల్‌చంద్ కుటుంబాన్ని ప్రత్యేకంగా హారాచంద్‌నీమ్‌చంద్‌ను వారి వితరణ బుద్ధినిప్రశంసించారు.

ఎలిజెబెత్ వినోదార్థం జయపూరు అడవుల్లో వేట ఏర్పాట్లు

జయపూరు, జనవరి 22

జనవరి 23, 24 లలో ఎలిజెబెత్ రాణి, ఆమె భర్త ఫిలిప్ జయపూరులోని సావాయ్ మధోపూర్ అడవులలో జరిగే వన్యమృగ వేటను తిలకిస్తారు. ఈ వేట ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుచున్నాయి.

అరావళి పర్వత ప్రాంతాలలో మహారాజా వేటకై వెళ్ళినప్పుడు మకాం చేసేందుకు ఒక చిన్న భవనం ఉంది రన్‌ధంభోర్‌కోట అడుగు భాగంలో ఈ భవనంఉంది, ఈ భవనాన్ని సుందరంగా అలంకరించి రాజ దంపతులకు నివాసయోగ్యంగా ఉండేటట్లు ఏర్పాటు చేశారు.

వన్యమృగవేటను పగలే ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ 'షికారు' నిబంధనలప్రకారమే యీవేట జరుగుతుంది బ్రతికిఉన్న ఆవులు, మేకలు, గొర్రెలు మొదలైనవాటిని అడవి జంతువులకు ఎరగా ఉపయోగించారు. ఆవులను అసలే ఉపయోగించరుఅనిమహారాజవిలేకరితోఅన్నారు

రాణి ఎలిజబెత్ ప్రిన్స్ ఫిలిప్‌ల గౌరవార్థం 'దర్బారు' ఏర్పాటుచేయనరనీ, వారికి సన్మానం మాత్రం జరుపుతామని మహారాజా అన్నారు వేట ఏర్పాట్లన్నీ కల్నల్ కేసరిసింగ్ నిర్వహిస్తారు కేసరిసింగ్ సమర్థుడు అనుభవజ్ఞుడు ఇతనికి యీ అడవులు ఇక్కడ వన్యమృగాల సంగతిసందర్భాలు సమగ్రంగాతెలుసు పూర్వపు జయపూరు, గ్వాలియర్ సంస్థానాలలో కేసరిసింగ్ అనేక వేటలు ఏర్పాటుచేసి గణితికెక్కాడు. ఈ ప్రాంతాల అడవులు పెద్దపులులకు ప్రసిద్ధికెక్కాయి.

లార్డ్ మౌంట్‌బాటెన్, లార్డ్‌వేవెల్‌లు జయపూరులోను, లార్డ్‌రీడింగ్ గ్వాలియరులోను యీ వేట కార్యక్రమాలను వీక్షించినప్పుడుకూడా కేసరిసింగ్ అన్ని ఏర్పాట్లు చేశాడు. పంచమ జార్జి చక్రవర్తి యువరాజుగా ఉన్నప్పుడు గ్వాలియర్‌లో జరిగిన వేట సమయంలో కూడా కేసరిసింగ్ హాజరయినారు.

సవాయ్ మధోపూర్ అడవులు వేటకు తగిన ప్రాంతాలు. పెద్దపులులు, దుప్పులు, అడవి పందులు, తోడేళ్లు, మొసళ్లు, చిరుతపులులు ఈ అడవులలో సమృద్ధిగా వున్నాయి.

పర్వత ప్రాంతాలలో ఉండడం వలన శీతోష్ణస్థితి అన్ని ఋతువులలో విస్తారంగానేవుంటుంది. చలికాలంలో అతి చలి, వేసంగిలో అతి ఎండలు.

రాణి రాకతొలిరోజున 21 వేలపదాల వార్తలు

న్యూఢిల్లీ, జనవరి 21

బ్రిటిష్‌రాణి రాక సందర్భంలో ఈరోజు సాయంత్రం 4 గంటల వేళకే, న్యూఢిల్లీనుంచి 21 వేల పదాలతంతివార్తలు విదేశాలకు వెళ్ళాయి. వీటిలో ఎక్కువభాగం లండన్‌పత్రికలకే వెళ్ళినాయి. 14 రేడియో ఫొటోగ్రాఫ్‌లుగూడ ఢిల్లీ నించి బయటికి వెళ్ళాయి. వీటిలో ఆరు లండన్‌కు, ఒకటి టోకియోకు, ఏడు కలకత్తాకు వెళ్ళాయి తంతి తపాలాశాఖవారు రోజు లక్షపదాల తంతులు విదేశాలకు వెళ్ళడానికి ఏర్పాట్లు చేశారు.

వడ్లమన్నాడు భూమితనఖా బ్యాంకు నూతన భవనం

మంత్రి శ్రీ చంద్రమౌళిచే ప్రారంభోత్సవం

బందరు జనవరి 21

వడ్లమన్నాడు భూమితనఖా బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవం మంత్రి శ్రీ చంద్రమౌళి ఇటీవల గావించారు. ఈ ప్రారంభోత్సవ సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు

డాక్టర్ పట్టాభి నిర్మించిన యీ బ్యాంకు యిన్నాళ్ళకు స్వంతభవనాన్ని నిర్మించుకోవటం తమ కెంతో సంతోషదాయకంగా ఉన్నదని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారన్నారు కృష్ణాజిలాలో ప్రప్రథమంగా డాక్టరు పట్టాభిగారే సహకార ఉద్యమాన్ని ప్రారంభించారనీ, సహకార ఉద్యమవైతాళికుడు వేమవరపు రామదాసు పంతులు గూడ కృష్ణాజిల్లా వారే కావటం జిల్లాకు గర్వకారణమని శ్రీ బ్రహ్మయ్యగారన్నారు

శ్రీ కల్లూరి చంద్రమౌళి తమ ఉపన్యాసములో యిలా పేర్కొన్నారు: "ప్రభుత్వం వ్యవసాయరంగముపై దృష్టి మరల్చి అధిక ఉత్పత్తిని కాంక్షించి సమిష్టి వ్యవసాయం సాగించేందుకు పథకాలను తయారు చేసి ది నిన్న మొన్నటివరకు అందరూ సహకార సొసైటీ కావాలన్నవారే అయితే యిది జరిగిందా! అనేక అవాంతరాలు అడ్డువచ్చాయి ఇది ప్రభుత్వం ఒక్కటే చేసేదికాదు ప్రజలనుంచి పరస్పర సహకారం కావాలి. సహకార వ్యవసాయం ప్రజలకు తృప్తి లేకపోయినవాడు ఆలోచిదాం

ఈనాడు మనకు అధికధాన్యోత్పత్తి సాధించటానికి సమిష్టి సహకార సాధనసంపత్తి చేకూరాలి తక్కువఖర్చుతో ఎక్కువ పంటను పండించుకోవాలి. భాధ్యత గల పెద్దలు ప్రజలలో అభూతకల్పనలు ప్రచారం చేస్తున్నారు అవి నమ్మవద్దు సహకార సేద్యంలో భూమి పట్టాలుపోవు పొలం అంతకంటే పోదు, ఇది ప్రజలు గుర్తించాలి. ప్రతి మార్పులోను లోపాలు, పొరపాట్లు దొర్లవచ్చు అంత మాత్రమున విమర్శిస్తే లాభంలేదు, నిర్మాణాత్మకమైన సలహాలు అందించి, లోపాలను నిర్మూలించడం సమంజసం" అన్నారు

అప్పులివ్వడానికి సహకారసంఘం కావాలి. ఎరువులు పంచటానికి సహకార సంఘం కావాలి. కాని సహకార సంఘంతో సమిష్టి వ్యవసాయము చేసుకొని అధిక ఉత్పత్తిని పెంపొందించుకునేందుకు మాత్రం సమిష్టి వ్యవసాయం అక్కర్లేదా?" అని శ్రీ చంద్రమౌళి ప్రశ్నించారు.

సహకారం లేనిదే సంఘం లేదు. సంఘం లేకపోతే మనుష్యులే లేరు. మనిషి మనిషిగా బ్రతకాలనుకున్నా సహకారం కావాలి. సహకారం అక్కర్లేదనేవాడు సన్యాసి. ప్రజలలో సహకారం పెంపొంది సమిష్టి వ్యవసాయంతో అందరిని సుఖంగా వుండమంటుంది ప్రభుత్వం" అన్నారు.

బ్యాంకులు యిచ్చే అప్పులు వుత్పత్తి పెరిగేందుకు, నిత్య అవసరాలు తీర్చుకునేందుకుగాని దుబారా ఖర్చులు చేసి వినోదాలకు, విలాసాలకు డబ్బును తగలేయడానికి మాత్రం కాదు" అంటూ ఆహార సమస్య సమసిపోవాలంటే సహకార సమిష్టి వ్యవసాయంతో అధిక ధాన్యోత్పత్తి అదదం అవసరం అన్నారు.

మంత్రిగారికి బ్యాంకు తరఫున బందరు తాలూకా కాంగ్రెసు సంఘం సన్మానపత్రాలు సమర్పించిరి శ్రీయుతులు పింగళి లక్ష్మీనరశింహారావు గురుజాడ రాఘవశర్మగారలు మంత్రిపై వ్రాసిన పద్యాలు చదివారు. సహకార బ్యాంకుల అవశ్యకతలను, పరిపాలనా పాటవాన్ని, నిర్వహణలోవున్న యిబ్బందులను గూర్చి శ్రీయుతులు మాగంటి సీతారామదాసు, రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారలు ప్రసంగించారు.

శ్రీ భోగరాజు వెంకటరత్నం పంతులు, వి. కోదండరామరెడ్డి గారలు శుభాకాంక్షలు పంపారు.

శ్రీ దూడగడవ వెంకటనరసింహారావు వందనాలర్పించిన పిదప నూతన భవనంలో విందు భోజనాలు జరిగాయి.

(స్వ. వి.)

నాటి బహిష్కృతునితో నేడు కరచాలనం

నికోసియా, జనవరి 21

ఏ చేత్తో బహిష్కృతుడుగా ఉత్తర్వు చేసెనో, ఆ చేతితో ఆ బహిష్కృతునితోనే బ్రిటిష్ రాణి నేడిక్కడ కరచాలనం చేసింది.

అర్చిబిషప్ మెకారియోస్‌ను బహిష్కరించిన బ్రిటిష్ ప్రభుత్వం ఆయన యీనాడు సైప్రస్ రిపబ్లిక్ అధ్యక్షుడుగా కాగా ఇండియాకు వస్తూన్న బ్రిటిష్ రాణి కొద్ది ని మిషాలసేపు ఆయనతో నేడు సంభాషించి, కరచాలనం చేసింది.

గాంధి తత్వ వైరుధ్య మార్గాన నెహ్రూ నడుక

మేడ్చల్ సభలో ఆచార్య రంగా విమర్శ

మేడ్చల్ జనవరి 21

ఆచార్య రంగా గత 19న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగించారు. "మహాత్మా గాంధీ మట్టినుండి మానవులను తయారుచేస్తే కాని నెహ్రూ మానవులను తిరిగి బురదలోనికి (అవినీతి) తీసుకపోతున్నారని కాంగ్రెసువారు పరిశ్రమలను జాతీయం చేసి నిరుద్యోగసమస్య సృష్టించేస్తున్నారన్నారు శ్రీ నెహ్రూ దాదాపు నియంత అయ్యారని కనుక ప్రజలు స్వతంత్రపార్టీలో చేరి హానికరమైన ప్రభుత్వం పద్ధతుల నెదిరించాలని వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆ తరువాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తిని తగ్గించి, ప్రజలశక్తిని దెబ్బతీసి సహకార వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్ట దలచాలనుకొన్నదని విమర్శించారు ఎన్నికలకు సొమ్ము ప్రజలనుండి దనాన్ని వసూలుచేస్తూ, దాదాపు ఓటను వారు కొంటున్నారని స్వతంత్రపార్టీ యీ పద్ధతులను నిరసిస్తుందని చెప్పారు. ప్రభుత్వపక్షం చేసే తప్పులను యెత్తిచూపడమేగాక, సరైన విధానాలను వారికి తెలియచెప్పాలని, ఆ బాధ్యతను స్వతంత్రపార్టీ వివరిస్తుందని ఆయన అన్నారు. కనుక విరివిగా ప్రజ

ఎలిజబెత్ రాణి రాక సందర్భంలో మద్రాసులో సన్నాహాలు

విజయా స్టూడియోస్ అలంకరణకు 50 వేలు కేటాయింపు

మద్రాసు, జనవరి 22

ఎలిజబెత్ రాణి రాక సందర్భంలో మద్రాసులో సన్మాన సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. ఇక్కడి పురాతన బట్టల మిల్లు ఒకటి యూనియన్ జాక్‌లు తయారుచేసి అమ్మకానికి ఏర్పాట్లు చేసింది.

కలకత్తా నుంచి ఫిబ్రవరి 19న రాణి, ఆమె భర్త మద్రాసు వస్తారు. బకింగ్‌హాంకర్నాటిక్ మిల్లులలో యీ యూనియన్ జాక్ (బ్రిటిష్ పతాకం) తయారవుతున్నాయి ఈ మిల్లును ఫిలిప్ సందర్శిస్తారు

రాణి, ఆమె భర్త మద్రాసు వచ్చే సందర్భంలో ప్రభుత్వభవనాలపైనా, ప్రైవేటు భవనాలపైనా జాతీయ పతాకంతోపాటు యూనియన్ జాక్‌ను ఎగురవేస్తారు.

రాణిదంపతులు వెళ్ళే మార్గంలోని ప్రైవేటు సంస్థలు తదితర కార్యాలయాలు చక్కగా అలంకరించాలని ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసింది.

ఫిలిం అధినేతలు బ్రహ్మాండమైన స్వాగత మివ్వటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. విజయా స్టూడియోస్ అధినేతలు యీ అలంకరణలకై రు 50 వేలు కేటాయించారు.

రిప్పన్ భవనాల రజత సమూనా ఒకటిన్నర అడుగులు గలదానిని మేయరు మునుస్వామి పొరసన్నా వంలో రాణికి బహూకరిస్తారు రిప్పన్ భవనాలలోనే కార్పొరేషన్ కార్యాలయం, బడిపిల్లలతానాడు ంప్రదర్శన చేస్తారు.

గిండీలోని రాజ భవనంలో రాణి దంపతులు విడిది చేస్తారు. ఈ భవన అలంకరణకై రు. 15 వేలు కేటాయించారు.

ఫిబ్రవరి 19న విమానాశ్రయంలో స్వాగతమిస్తారు. తరువాత రాజాజీ హాలులో ముఖ్య మంత్రి, ఆయన మంత్రి మండలితోపాటు తేనీటి విందుకు రాణి, ఆమె భర్త హాజరవుతారు. ఆ రాత్రి గవర్నరు విందు. తరువాత నృత్య వినోదాలు.

మరునటి రోజున పెరంబూరులోని కోచ్ ఫ్యాక్టరీని రాణి సందర్శిస్తారు విశ్వవిద్యాలయం వారి సన్మానానికి హాజరవుతారు అడయార్ క్లబ్‌లో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనరు సన్మానం చేస్తారు

ఫిబ్రవరి 21న రాణి ఆమెభర్తతో కలిసి బెంగుళూరుకు వెళ్ళుతారు.

ఎలిజబెత్ రాణిచే ఢిల్లీచర్చిలో ప్రార్థనలు

న్యూఢిల్లీ జనవరి 22

సుప్రసిద్ధ క్రిస్టియన్ రాజకీయ వేత్త, మాజీ వైస్రాయి అయిన లార్డ్ హాలిఫాక్స్‌చే ప్రదానం చేయబడిన చర్చిలో నేటి వుదయం ఎలిజబెత్ రాణి, ఆమెభర్త ప్రార్థనలు సలిపారు, తూర్పుదేశాలలో యీ చర్చి ప్రసిద్ధి గాంచింది.

రాష్ట్రపతి భవనానికి వెనుక నేవున్న యీ చర్చికి రాజదంపతులతోపాటు డా॥ రాజేంద్రప్రసాద్ కూడ వెళ్లారు.

రాజదంపతులు చర్చి వద్దకు రాగానే బిషప్ విల్లీశ్, ఫాదర్ జాన్‌లు వారికి స్వాగతమిచ్చారు ఉత్సాహంతో వారిని చర్చిలోనికి తోడ్కొని వెళ్ళారు.

చర్చిలో చేరినవారంతా యీ ఉత్సాహంతో రాగానే లేచి నిలబడ్డారు ఈ చర్చికి సంబంధించిన 28 మంది గాయకులు గీతాలాపన చేశారు

చర్చిలో రాష్ట్రపతి ప్రథమసానంలోను వారికి కుడివైపక్కన రాణి రాణి ప్రక్క ఆమె భర్త ఆసీనులయినారు.

ఈ ప్రార్థనలకు సుమారు 800 వందలమంది హాజరయినారు. ఆమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్‌బంకర్ ఆయన సతీమణి కూడా యీ ప్రార్థనలకు హాజరయినవారిలో వున్నారు అనేక కామన్వెల్తు దేశాల రాయబారులుకూడా హాజరయినారు.

ఫాదర్ జాన్ రాష్ట్రపతిని ఆశీర్వదిస్తూ ఎలిజబెత్ రాణికి మనస్ఫూర్తి సన్మానం ఇచ్చారు అన్ని దేశాలు అన్ని జాతులు. అన్ని భాషలవారు చేరిన వారందరినీ సుఖ సభ్యులుగా పిలవబడుతున్న ఒక ఆధ్యాత్మిక సంబంధం ఉన్నదని ఫాదర్ జాన్ అన్నారు

ఈ చర్చిలోని ప్రకృతి శోభను రాణి తాత్కాలికంగా అయినప్పటికీ ఆనందించారని ఫాదర్ జాన్ అన్నారు.

సభలో నేటిరోజు

నేటి సమావేశం 6 గంటలకు శ్రీ కృష్ణ మేనన్ ఆంధ్రమాసాన నిలయిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నిస్తారు. "న్యూట్రల్ నేషన్స్", మూసివుయిగా, న్యూట్రల్" అన్న అంశంపై స్వయంగా స్తారు.

అఖిల భారతవిద్యారుల సమావేశం

మనరాష్ట్రం నుండి పాల్గొనే విద్యార్థుల జాబితా

హైదరాబాదు, జనవరి 22

భారత ప్రభుత్వ విద్యాశాఖవారు ఈ నెల 25 నుండి 30 వరకు ఢిల్లీలో అఖిల భారత ఉన్నత పాఠశాలల విద్యార్థులసమావేశం జరుపుతారు దేశంలో వివిధ ప్రాంతాలలో విద్యార్థుల మధ్య సామరస్య సాధనకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యాశాఖవారు ఏర్పాటు చేశారు

ఈ సమావేశంలో మన రాష్ట్రం నుండిపాల్గొనడానికిక్రింది విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ వారు ఎన్నుకొన్నారు

వెస్లీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ అశోక్, మెథడిస్టుబాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ ఎమ్. శత్రుఘ్న, మహబూబుకళాశాలోన్నత పాఠశాల విద్యార్థి శ్రీ జి డి శామ్యుయేల్, గుంటూరు హిందూ కళాశాల విద్యార్థి శ్రీ కె రాజేశ్వర ప్రసాద్, మచిలీపట్నం జి హిందూ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ బాల గంగాధర తిలక్, కాకినాడ పి ఆర్ కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ కె. బాలమనోహర్.

వీరు జనవరి 23న మహబూబు కళాశాలకు చెందిన శ్రీ ఎన్ ఎస్ నాయుడు నాయకత్వాన హైదరాబాదు మండి బయల్దేరి ఢిల్లీ వెళ్తారు. జనవరి 31న వీరు నగరానికి తిరిగి వస్తారు.

వినోబా అస్వస్థత

అయినా పాదయాత్రను కొనసాగిస్తున్న వైనం

జమ్ము, జనవరి 21

ఆచార్య వినోబాభావేకు ఈవేళ కొంచెం జ్వరం తగలింది ఇటివల అయనకు తరచుగా జ్వరం తగులుతున్నందున కొన్నాళ్లపాటు ఒకచోట వుండవలసిందని వైద్యులు సలహా యిచ్చారు

అయినా తాము పాదయాత్రను యథావిధిగా కొనసాగించవలసిందేనని శ్రీ భావే ముందు గ్రామానికి వెళ్ళారు

ప్రధాని జాతీయ సహాయనిధి

న్యూఢిల్లీ, జనవరి 22

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి గత సంవత్సరం జూలైనుండి డిశంబరు వరకు రూ. 8-30,140 99 సమకూరినట్లు అధికార వార్తల వల్ల తెలుస్తోంది

అందు హంగరీ ప్రజారిపబ్లిక్ రూ 15000లను బీరట్‌లోని భారతీయులు రూ 5841-89లను న్యూఢిల్లీలోని, అంతర్జాతీయ విద్యాకేంద్ర అధ్యాపకుడు శ్రీ రెడ్డావే రూ. 4720 లను కలకత్తా కృష్ణప్ప ధర్మ సంస రూ. 71,151లను జమ్ము, కాశ్మీర్ ప్రధాన మంత్రి రూ 35 వేలను కలకత్తా, బాటా చెప్పుల కంపెనీ రూ 20 వేలను విరాళంగా ఇచ్చారు.

సోషలిస్టునాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా జనవరి 21 న ఇక్కడకు వచ్చారు నగరంలో వారం రోజులపాటు ఉంటారు.

క్రమశిక్షణను పాటించి పాఠశాలకు కీర్తి తేవాలి

విద్యార్థులకు వ్యవసాయమంత్రి రామచంద్రారెడ్డి హితవు

మహబూబాబాదు జనవరి 22

విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకుని నత్ ప్రవర్తనకు పేరు గాంచి, వారికీ, వారు చదువుకున్న పాఠశాలలకూ, తలిదండ్రులకూ కీర్తి సంపాదించిపెట్టాలని వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న విద్యార్థులకు ఉపదేశించారు.

స్థానిక జిల్లావరిషత్తు ఉన్నతపాఠశాలలో దాదావు వేయిమంది విద్యార్థులు, వారి తలిదండ్రులు పాల్గొన్న బహిరంగసభలో ప్రసంగిస్తూ వ్యవసాయమంత్రి, క్రమశిక్షణారాహిత్యం సంఘటనలకు సంబంధించి ఈమధ్య పత్రికలలో పడ్డ వార్తలు తమకు చాలా ఆందోళనను కలిగించాయనీ, ఈ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందువల్ల చాలామంది అభిమానులు, మంత్రులు వివరాలను తెలుపవలసిందిగా ఎప్పటికప్పుడు తన్ను కోరారనీ తెలిపారు

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మహమ్మద్ మస్తాన్ సమర్పించిన స్వాగతోపన్యాసానికి సమాధానమిస్తూ శ్రీరామచంద్రారెడ్డి పాఠశాల భవనానికి విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయమై తమకు చేతనైన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల జీతాల స్కేళ్లు, తదితర సమస్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించి త్వరలోనే నిర్ణయాలు చేస్తుందని కూడా అయన అన్నారు

మంత్రిగారికి పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ నరసింహా చార్యులు స్వాగత పద్యాలు సమర్పించారు సుసాబూదాబాదు పాఠశాలను కళాశాలగా పెంపొందించడానికి తాను శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు

ఈ సభలో స్థానిక న్యాయవాది శ్రీ కె గోపాలరావు ప్రసంగిస్తూ క్రమశిక్షణను విద్యార్థులు అత్యంత శ్రద్ధాసక్తులతో పాటించాలని ఉద్బోధించారు.

పాఠశాల పదవతరగతి విద్యార్థి శ్రీ ఎమ్ కృష్ణమాచార్యులు ఇంగ్లీషులోను విద్యార్థిని కుమారి అనంత లక్ష్మి తెలుగులోను చక్కని ఉపన్యాసాలు చేసి మంత్రి మన్ననలకు పాత్రులైనారు

అంతకు ముందు అందంగా అలంకృతమైన పాఠశాల సింహద్వారం వద్ద మంత్రికి ఘనంగా స్వాగతం చెప్పారు. విద్యార్థినులు మంత్రిని పూలమాలలతో అలంకరించి ఆయన ఫాలంపై తిలకం దిద్దారు. పాఠశాల ప్రధాన భవనానికి క్రొత్తగా నిర్మించిన రోడ్డుకు శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేసి, రోడ్డు కిరుప్రక్కలా పాఠశాల ఏ. సి. సి. దళంవారు బారులు తీర్చి సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరిస్తూ క్రొత్తరోడ్డుమీద తొలిసారిగా నడిచి పాఠశాలకు వెళ్లారు. (స్వ.వి.)

తమిళ భాషాధ్యయనానికి మద్రాసు విరాళాలు

3 విశ్వకళా పరిషత్తులకు మొత్తం రు. 24 వేలు

మద్రాసు, జనవరి 21

తమిళ భాషాధ్యయనానికి ప్రత్యేక పీఠాలను నెలకొల్పడానికి విరాళాలుగా మద్రాసు ప్రభుత్వం అలహాబాదు విశ్వకళా పరిషత్తుకు రు. 4 వేలు, ఢిల్లీ విశ్వకళా పరిషత్తుకు రు 10 వేలు, ఉస్మానియా విశ్వకళా పరిషత్తుకు రు. 10 వేలు మంజూరు చేసినట్లు అర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

విధాన పరిషత్తు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం చెప్పుతూ శ్రీ సుబ్రహ్మణ్యం తదితర విశ్వకళా పరిషత్తులకు కూడా ఇలాంటి విరాళాలిచ్చే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు

క్రైస్తవ మిషనరీల చర్చిలు

శ్రీ కటమ్ లక్ష్మీనారాయణ ప్రకటన

హైదరాబాదు జనవరి 22

ఆధ్యాత్మిక శక్తితో రోగాలను నయం చేస్తామనే మిషపై అమాయక పల్లె ప్రజలను, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల వారిని, క్రైస్తవ మతంలోకి చేర్చేందుకు క్రైస్తవ మిషనరీలు ప్రయత్నిస్తున్నారనీ, చాలమంది క్రైస్తవ మతంలో చేరుతున్నారనీ, వెనుకబడిన తరగతుల సమూహ్య అధ్యక్షుడు శ్రీ కటమ్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.

ఇట్టి చర్యలను అరికట్టేందుకు సత్వర చర్యలను తీసుకోవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

కలకత్తాపై మిడతల దాడి

కలకత్తా జనవరి 22

కలకత్తా నగరంపైకి ఉత్తర వుదిక్కుగా మిడతల దండు బయలుదేరింది ఆ మిడతలు నగరములో దిగి, స్థావరం ఏర్పరుచుకోకుండా, మేడలమీదకు జనం ఎక్కి డబ్బాలు మోగిస్తూ చప్పుడు చేస్తూ నివారించారు

ఈ మిడతల దాడివల్ల నగరానికి యింతవరకు ఎలాంటి ప్రమాదమూ రాలేదని లాల్ బజారు పోలీసు వారన్నారు

నేపాలురాజు చర్యకు హిందూమహాసభ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 22

అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు నిన్న నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ డాక్టర్ తులసిగిరిని, భారతదేశంలోని నేపాల్ కార్యాలయంలో కలసికొని నేపాల్ పరిస్థితులను చర్చించారు.

చర్చలు తనకు తృప్తికరంగా ఉన్నవని, ప్రస్తుత పరిస్థితులలో, నేపాల్ రాజు, ప్రభుత్వాన్ని చేపట్టటం సమరనీయమేనని, చర్చల అనంతరము శ్రీ దేశపాండే అన్నారు

ప్రజాసోషలిస్టుపార్టీ ఇటివల జరిపిన నేపాల్ దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ అయూబ్‌ఖాన్ సైనిక నియంతృత్వాన్ని బలపరచి, పాకిస్థాన్‌తో భారతదేశం సమిష్టి సైనిక ఒడంబడిక చేసుకోవాలని ప్రతిపాదించిన వారే నేపాల్‌లో ప్రజాస్వామ్యం అంతరించిందని "నేపాల్ దినాన్ని" జరపడం, తనకు ఆశ్చర్యంగా ఉందని కూడా శ్రీ దేశపాండే అన్నారు.

శ్రీ లచ్చన్న పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ లచ్చన్న, ఈ నెల 24న చిత్తూరు జిల్లా వెనుకబడిన తరగతుల, విద్యారుల సమావేశాలలో ప్రసంగిస్తారు. 25న మద్రాసువెళ్ళి తమిళనాడు వెనుకబడిన తరగతుల అధ్యక్షులతోను, శాసనసభ్యులతోను ప్రసంగిస్తారు. 28 న నెల్లూరులోను 30 న మచిలీపట్నంలోను కార్యకర్తల, విద్యార్థుల సమావేశాలలో ప్రసంగించి 30 సాయంత్రం విజయవాడ చేరుకొంటారు 31 న బమ్మంమీదుగా హైదరాబాదు చేరుకొంటారు.

రెండు హిందీ పుస్తకాలకు బహుమతి

న్యూఢిల్లీ, జనవరి 20

"భారతదేశసాంస్కృతికసమైక్యత" అనే విషయంపై గాంధీ, నెహ్రూల రచనల ఆధారంతో తయారైన రెండు హిందీ గ్రంథాలకు కేంద్రప్రభుత్వం వెయ్యేసి రూపాయల చొప్పున బహుమతిని ప్రకటించింది.

శ్రీ ఉమేష్ వర్మ, శ్రీమతి ఉమా కపూర్ సంయుక్తంగా రచించిన "నజ్ కీ ధర్తీ, తాప్ కా దేశ్" అనే దానికి, శ్రీ శుభా వర్మ రచించిన "జిస్ దేశ్‌మే గంగా బహతీహై" అనే పుస్తకానికి ఈ బహుమతు లిస్తారు.

దారిద్ర్య నిర్మూలనకు పారిశ్రామికాభివృద్ధి

త్వరితగతిలో సాగడం అత్యావసరమని కేంద్రమంత్రి శ్రీషా ఉద్బోధ

బిల్లిమోరియ, జనవరి 22

త్వరితగతిలో వ్యవసాయాభివృద్ధిని, పారిశ్రామికీకరణను సాధించడం ఒక్కటే గతానుగతికంగా వస్తున్న దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఏకైకమార్గమని కేంద్రపరిశ్రమలశాఖ మంత్రి మనుభాయిషా నేడిక్కడ ఉద్ఘాటించారు.

కార్బో అక్సిమెథిస్సెల్యులోజ్ ఫ్యాక్టరీకి ఇక్కడ ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ అయన పై విధంగా, అన్నారు మామూలు పారిశ్రామిక పరికరాలను కూడా విదేశాలనుండి తెప్పించుకునే మనదేశం క్రమంగా మహత్తర పారిశ్రామికదేశంగా రూపొందుతున్నదని అయన వివరించారు. మొదటి రెండు ప్రణాళికల ఫలితంగా దేశంలో చైతన్యత నెలకొన్నదనీ, ఈ రెండు ప్రణాళికలు భావిసౌభాగ్యానికి పునాదులవంటివనీ అయన అన్నారు ఒక దశాబ్దంలోనే పారిశ్రామికంగా వెనుకబడిన మనదేశంలో మహత్తరమైన అభివృద్ధి కన్పించినదనీ, ఇంత త్వరితగతిలో అభివృద్ధిచెందిన వెనుకబడిన దేశం మరొకటి లేదనీ అయన అన్నారు.

దేశంలో కార్బో అక్సిమెథిల్ సెల్యులోజ్ ఉత్పత్తి ప్రారంభం కావడం ఇదే ప్రథమం జాతీయ పరిశోధనాలయాలలో జరిగిన పరిశోధనల ఫలితంగా ఈ పదార్థం ఉత్పత్తికి ఫ్యాక్టరీ నిర్మాణం సాధ్యమైనది ఈ రసాయనాన్ని తయారు చేసే ప్రక్రియ, ఈ ఫ్యాక్టరీయంత్రాలు అన్నీ స్వదేశానివే వస్త్రాలకు మెరుగులు పెట్టడానికి కాగితాలమన్నైజింగ్ చెయ్యటానికి, పెట్రోలు పరిశ్రమలోను ఈ రసాయనం ఎక్కువగా వినియోగమవుతుంది ఈ ఫ్యాక్టరీ నిర్మాణంవల్ల దేశానికి సాలీనా 75 లక్షలు విదేశీమారకద్రవ్యం అదా అవుతుంది

బస్తరుజిల్లాలో సారాకొట్టు దగ్ధం

కమ్యూనిస్టు అభిమానుల చర్యఅని అనుమానం

రాయపూర్, జనవరి 20

బస్తరుజిల్లా మార్పూరు గ్రామంలో ఉన్న ఒక సారా దుకాణాన్ని 200 లమంది దాడిచేసి భస్మీభూతం చేశారని తెలుస్తున్నది. వీరందరూ కమ్యూనిస్టు అభిమానులని తెలుస్తున్నది

అంతకుముందు జరిగిన కమ్యూనిస్టుపార్టి బహిరంగసభలో ఆ కొట్టును మూసేయాలని అభ్యర్థించారు.

కమ్యూనిస్టు అనుయాయులైన ముగ్గురిని పోలీసులు నిర్బంధించి వారిపై ప్రజలను కొట్టును కాల్చడానికి రెచ్చగొట్టారనే నేరాన్ని ఆరోపించారు.

ఉక్కుదిగుమతి కోటా తగ్గించరాదు

—:(o):—

కేంద్రప్రభుత్వానికి పారిశ్రామికుల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 22

ఉక్కుకోటా దిగుమతి కేటాయింపును వాస్తవమైన అవసరాలకంటె 1 25 శాతం తగ్గిస్తూ భారతప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల, పటంచెరువు స్వయం సహాయక పారిశ్రామికవాడ పారిశ్రామికవేత్తలు తమ తీవ్ర నిరసనను వ్యక్తంచేశారు.

ఈ వేళ శ్రీరామదతన్ సోయా అధ్యక్షతన సమావేశమై పేరొకతీర్మానాన్ని చేశారు.

భారతప్రభుత్వంవారి ఈ నిర్ణయం తృతీయ ప్రణాళికలో ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానానికి భిన్నంగా ఉన్నదనీ, దేశ పారిశ్రామిక ప్రగతికి ఇది భంగకరంగా పరిణమించి పారిశ్రామికులను నిరుత్సాహ పరిచేదిగా ఉందనీ ఈ తీర్మానంలో వారు పేర్కొన్నారు. దిగుమతి అయ్యే ఉక్కుమీదే ఆధారపడే పరిశ్రమలను ఈ నిర్ణయం వల్ల దాదాపు మూసివేసుకొమ్మని చెప్పడమే అవుతుందని కూడా ఈ తీర్మానంలో ఉంది.

"ముడిసరకులు అందుబాటులో లేవనే కారణంతో ఇలాంటి పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉంది పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు వచ్చే పారిశ్రామికు లందరికీ ముడిసరుకులు లభ్యం కాక నిరుత్సాహ నిస్పృహలు కలిగే అవకాశం ఉన్నది. కనుక ప్రభుత్వం వెంటనే తమధోరణిని ఉదారంగా సడలించుకుని, దేశాన్ని శీఘ్రగతితో పారిశ్రామికీకరణం చేయడానికి సహకరించా"లని వీరు ఈ తీర్మానంద్వారా భారత ప్రభుత్వాన్ని అర్థించారు.

హిందూ మహాసభ

కాష్యపర్వంలో బదేకు స్థానం

న్యూఢిల్లీ, జనవరి 22

అఖిల భారత హిందూ మహాసభ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎస్ బి భరే శ్రీ అశుతోష్ లాహిరీ, శ్రీ ఇందిర్ ప్రకాశ్, శ్రీ విశ్వనాథ అగర్వాలాలను, నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించింది.

రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ఈదినం ఇక్కడ సమావేశమై మెదక్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు శ్రీ కేవలీకిషన్, శ్రీ లక్ష్మయ్యల మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చారు

వారిద్దరు ఇటివల మోటారుసైకిల్ ప్రమాదంలో మరణించారు

గత డిశంబరులో జరిగిన మాస్కో సమావేశసమాలోచనలపై భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నివేదికను నిన్నటి సమావేశంలో చర్చించారు

నిన్న ప్రారంభమైన ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది

అభివృద్ధి సాధనకు దేశంలో శాంతి అవసరం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

న్యూఢిల్లీ జనవరి 22

దేశానికి స్వతంత్రం సిద్ధించినప్పటినుంచి ఎంతో అభివృద్ధిని సాధించినదనీ, ఈ అభివృద్ధిగతి మందగించకుండా ఉండడానికి దేశంలో శాంతి అత్యంత ప్రధానమనీ, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ అన్నారు.

ప్రాంతీయ లోకసహాయక సేనా దళాల సభ్యుల నుద్దేశించి ప్రసంగించిన సందర్భంలో అయన పై విధంగా అన్నారు.

శాంతిపరిరక్షణలో సైనిక దళాలు ప్రధాన పాత్రవహించాయనీ, ఆ విధంగా అవి దేశాభివృద్ధికి దోహదం చేశాయనీ అయన వివరించారు. ఎటువంటి అవాంతర పరిస్థితి తలెత్తినా వెంటనే ఎదుర్కొనడానికి సైనిక దళాలు సర్వసన్నద్ధంగా ఉండడం అవసరమనీ ప్రజలు కూడా అప్రమత్తతలో ఉండాలనీ అయన హెచ్చరించారు.

దేశరక్షణకృషిలో ప్రాంతీయ లోకసహాయక సేనలు బిచ్చికంగా తోడ్పడుతున్నందుకు అయన తన హర్షాన్ని వెలిబుచ్చారు వారి ఉత్సాహాన్ని అయన ప్రశంసించి అంతకంతకు అధిక సంఖ్యాకులు వీరిని అనుసరిస్తారన్న అశాభావాన్ని ప్రకటించారు. దేశంలోని ప్రాంతీయ, లోకసహాయక సేనల దళాలలో ఉత్తమమైన వాటిని ఎంచి రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో కవాతు చెయ్యటానికిరప్పించారు.

వివిధ రాజధానులలో రష్యా గూఢచారులు

—:(o):—

పశ్చిమ రాజ్యాలను అప్రతిష్ఠపాలు చేయటానికి సోవియట్ పన్నాగాలు

లండన్, జనవరి 22

న్యూఢిల్లీ, అక్రా, టోక్యో, హవానీ మొదలైన నగరాలలో సోవియట్ గూఢచారి శాఖలు ఏర్పాటుచేసి, వాటి ద్వారా కొన్ని ఏండ్లనుంచీ సుమారు 50 అతి రహస్య పత్రాలను, వార్తా పత్రికలకు అందజేశారు.

ఇవన్నీ పశ్చిమ రాజ్యాల రహస్యాలను బయటపెట్టే సమాచారమని కల్పితగాథలు అల్లారు.

వీటిని ముందు స్థానికపత్రికలలో ప్రచురించి, తరువాత మాస్కో రేడియో, తదితర కమ్యూనిస్టు వార్తలను ప్రచారంచేసే సంస్థలద్వారా ఇతర దేశాలలో విస్తృత ప్రచారం చేయడానికి పూనుకొన్నారు.

'గార్డియన్' పత్రికలో రచించిన వ్యాసంలో యీ విషయాన్ని వెల్లడించారు లండన్‌లోని అమెరికా రాయబారి విక్టర్ జోర్డా యీ వ్యాసం వ్రాశాడు. 'రహస్యప్రభుత్వపత్రాలు' అనే కట్టుకథను అయన నిరాకరించారు 18వ తేదీ లండన్ వార్తా పత్రికలో యీ ప్రకటనవెలువడింది.

అమెరికా ప్రభుత్వ కార్యదర్శి హెర్టర్, సైనిక కార్యదర్శి బ్రూక్ సంతకాలు యీ పత్రాలపై ఉన్నాయన్నారు లండన్‌లో అనధికార వ్యక్తి కొకరికి మామూలు పోస్టు ద్వారా యీపత్రాలు అందినవన్నారు

సోవియట్ పౌరులను పశ్చిమ రాజ్యాలలో తలదాచుకోమనీ, గూఢచారులను చేర్చమని అమెరికా అనేక రకాలుగా ప్రోత్సహించిందని యీ పత్రాలలో ప్రస్తావించారు ఇదంతా కేవలం అబద్ధపు ప్రచారం

అమెరికా రాయబారకార్యాలయం సాగించిన పరిశోధనలవల్ల ఏపత్రమూ ఉన్నట్టు బయట పడలేదన్నారు అవత్రంమీద వున్న నరున సంఖ్య, తేదీని బట్టి అది హెర్టర్ వ్రాసిందికాదనా కేవలం ఫోర్జరీ పత్రమని బయట పడింది మొదటి నుంచీ చివరవరకూ ఇదంతాకల్పితగాథ అని తేలింది.

గత కొన్ని సంవత్సరాల నుంచీ పంచి పెడుతున్న ఇతర ఫోర్జరీ పత్రాలను గురించి రాయబార కార్యాలయం వారు పునస్మరణ చేసుకొన్నారు

"గార్డియన్" పత్రికలో సోవియట్ దేశ్య ఫోర్జరీలు అనే శీర్షిక క్రింద వ్రాసిన మొదటి వ్యాసంలో శ్రీ జోర్డా ఇలాంటి పత్రాలను ప్రచారం చేయటం కమ్యూనిస్టు గూఢచారులకు అలవాటయిన వ్యవహారమనీ, పశ్చిమ ప్రభుత్వాలను అగౌరవ పరచి వారిలో విభేదాలు రేకెత్తించడమే దీని ఉద్దేశమనీ అన్నారు

ఈ పత్రాలతో పాటి ఒక అకాశ రామన్న ఉత్తరం కూడా వచ్చింది ఇలాంటి పత్రాలను ప్రచారం చేయటంలో రష్యా ఉద్దేశం ఒకటే, సోవియట్ పత్రికలు రేడియో వీటిని ప్రచారం చేసి సోవియట్ ప్రజలకు పాశ్చాత్య రాజ్యాలలోని కొన్ని వర్గాలను, రష్యా వ్యవస్థను కూలద్రోయటానికి అమెరికా ఏవనైనా చేయటానికి సాహసిస్తుంది అనే అపోహ కల్పించటమే దాని ఉద్దేశం.

తూర్పుజర్మనీ రక్షణ మంత్రిత్వశాఖలోని విదేశాంగశాఖలో సోవియట్ గూఢచారుల ప్రధానశాఖ ఉన్నదని శ్రీ జోర్డా అన్నారు ఇతని పేరు 'హెచ్.వి.ఎ. అని పొడి అక్షరాలలో ఉంది. సోవియట్ సలహాదారుడి సహాయంతో ఇతను వ్యవహరిస్తాడు ఇక్కడ జరిగిన కార్యకలాపాలుకొన్ని యీ 'హెచ్ వి ఎ' ఏజెంటు ఒకరు వారిని వదిలేసి, పశ్చిమ రాజ్యాలలో చేరిపోవటంవల్ల బయటపడ్డాయి.

కొన్నిపత్రాలను బెర్లిన్ కార్యాలయ బి బి సి. లెటర్‌హెడ్స్‌ను ఫోర్జరీ చేసి వాటిపై వ్రాశారు

ఈ గూఢచారి కేంద్రాలు విడుదల చేసిన రహస్యపత్రాలు, అతి రహస్య పత్రాలు, పరిశీలించిచూస్తే, నక్కజిత్తుల మనస్తత్వం, నీచ ఎత్తుగడలు ఎంతటి స్థాయికి దిగజారుతాయో అర్థమౌతుంది.

(నాఫెన్)

శ్రీ కాళేశ్వరరావు 80 వ జన్మదినం

హైదరాబాదు, జనవరి 22

శాసనసభాస్పీకరు పద్మభూషణ డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావు యీవేళ తమ 80 వ జన్మ దినోత్సవాన్ని వైభవోపేతంగా జరుపుకున్నారు కేంద్ర రెవిన్యూ పౌర వ్యయాల మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అయనకు నూతన ఖద్దరువస్త్రాలనుసమర్పించారు సైబీరియాలో ఉంటున్న అయన కుమారుడు శ్రీ ఏ యోగానందరావు (ప్రపంచ ఆరోగ్యసంస్థ సభ్యుడు) సెలవు తీసుకొని ప్రత్యేకంగా లాగోస్ నుండి ఇక్కడకు వచ్చారు

పురానీహవేలి ప్రాంతంలో పోలీసు నిషేధం

హైదరాబాదు జనవరి 22

పురానీహవేలి చుట్టుపట్ల మైలు దూరంలో 5 గురి అంతకుమించిన ప్రజల సమావేశాలను హైదరాబాదు పోలీసు కమిషనరు నేడు నిషేధించారు

సందాల్‌ముందు ఈ రేగింపు జరిపే విషయంలో రెండు పక్షాల మధ్య యేర్పడ్డ విభేదాల ఫలితంగా శాంతికి భంగం కలుగకుండా చూడడానికై యీ విధంగా నిషేధించారు

ఈ నిషేధము యీ రోజు అర్ధరాత్రినుండి రెండురోజుల వరకు అమలులోవుంటుంది.

ఆకాశవాణి

జనవరి 24- మంగళవారం

హైదరాబాదు—ఎ

ఉ॥6-30కార్యక్రమంవివరణ,6-40 భక్తిరంజని, 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8 30 జియాల్ హాస్యన్ (పిలార్), 8 45 ప్రసార సమాప్తి

మ॥12 30 కార్మికుల కార్యక్రమం 1-00 ఉమా శశిబాలిరావు (భజన్) 1-15 యశోదాబాయి 1-30 విజయవాడవలె, 2-00 యశోదాబాయి 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉరుదు) 2-50 వాతావరణసూచన ప్రసార సమాప్తి 3-45 ఉన్నతపాఠశాలలకు (తెలుగు) 4 15 ప్రసార సమాప్తి

సా॥6-00 సైనిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడ శ్రోతలకు, 7-15 తెలుగులో ప్రసంగం 7-30 సాహిత్య నందిని: స్వీయకవిత, కథానిక 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ఉరుదూలో ప్రసంగం 8-00 శ్రోతలు కో

కసవుబూ అసమర్థత

—— (o): ——

మాంచెస్టర్ గార్డియన్ వ్యాఖ్య

లండన్, జనవరి 22

"అధ్యక్షుడు కసవుబూ నేడు వ్యవహరిస్తున్న రీతిలో కాంగో సమస్య పరిష్కారం కాదు" అని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక కాంగో పరిస్థితిపై వ్రాసిన సంపాదకీయంలో వ్రాసింది. లుముంబాపట్ల ఆయన అనుసరిస్తున్న వైఖరి వల్ల ఆయన అనేక చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది. అని కూడా ఆ పత్రిక హెచ్చరించింది.

కాంగోలోని విషాద పరిస్థితులకు లుముంబా బాధ్యతకూడా ఉన్నదనీ కసవుబూకు లుముంబాపట్ల వ్యతిరేక వైఖరి ఈ దేశానికి ప్రబలమైన కారణాలే ఉన్నాయనీ అంటూ, "ఎవరో ఒకరు ఈ చిక్కును ఆపేయాలి ప్రభుత్వాధినేతకన్నా ఇందుకు సమర్థులెవరున్నారు అని ఆ పత్రిక వ్రాసింది

ఈ వివాదాలకు కారణభూతమైన నాయకులదరినీ సమావేశపరచి, కాంగో పార్లమెంటును సమావేశం చేయటద్వారా యీ సంక్షోభాన్ని పరిష్కరించటానికి వీలున్నదని ఆ పత్రిక వ్రాసింది.

అతితొందరపాటుతనం మానుకొని ఆలోచించి ఆచరించాలని రష్యా ఐక్యరాజ్యసమితి ప్రతినిధి హితవు చేస్తున్నారు

లుముంబాను అరెస్టు చేసిన నాటి నుంచీ అతని పట్ల ప్రజల సానుభూతి అభివృద్ధి అవుతున్నట్లు పరిశీలకులు విశ్వసిస్తున్నారు అయితే యీ సానుభూతి అతను అనుసరించిన విధానాలనే కాక అతని పట్ల ముబుటూ దళాలు వ్యవహరించిన నిర్దాక్షిణ్య విధానాలకు వ్యతిరేకంగానూ అనేది తెలియదు

దక్షిణాఫ్రికాలోని భారతీయులు

మున్నెన్నడూ లేని సమైక్యత

జోహాన్ బర్గ్, జనవరి 22

విశ్వవిద్యాలయాల్లో జాతి విభేదాన్ని ప్రవేశపెట్టడానికి జరిగే ప్రయత్నాలకు వ్యతిరేకించడంలో దక్షిణాఫ్రికాలోని 5 లక్షల మంది భారతీయులూ మున్నెన్నడూ లేనంత మేరకు ఈనాడు ఏర్పడిది

శాలిసబరీ దీవులలో దక్షిణాఫ్రికా సాంచనున్న భారతీయ కళాశాలకు సహాయ నిరాకరణకు జరిగిన ఎకగ్రీవ తీర్మానాన్ని అమలు ఎ చటానికి ప్రయత్నాలు జరుగుతున్నయ్.

ఈ శాలను వచ్చే నెలలో పారంభిస్తారు భారతీయ విద్యార్థులు దినిలోని కోర్సును పూర్తి చేస్తే తప్ప తెల్లవారి కళాశాలలో జేర్చుకోరు.

ఆఫ్రికన్లకు, యితర రంగుజాతులకు ఒకటి వంటి కళాశాలలు. కేప్, నాటాల్, ట్రాన్స్‌వాల్ పట్టణాలలో ఒకదివరకే స్థాపించారు పసతుల విషయంలోను, పరిమాణంలోను తెల్లవారి కళాశాలలకన్న హీనంగా ఉన్న యీ కళాశాలల స్థాపనను ఆఫ్రికన్లు రంగుజాతులు తీవ్రంగా వ్యతిరేకించారు తెలవారికంటె మిగిలిన జాతులను శాశ్వతంగా హీనంగా ఉంచటానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇలా విధంగా చేసిందని యీ జాతుల నాయకులు విమర్శించారు.

భారతీయులు యీ కళాశాలను బహిష్కరిస్తే ప్రత్యామ్నాయంగా మరొకదానిని యేర్పాటుచేసుకోవాల్సుంటుంది దక్షిణాఫ్రికాలో భారతీయ విద్యార్థులు లండన్ విశ్వవిద్యాలయపు "డిగ్రీలు" పుచ్చుకునే యేర్పాటు జరిగినవి.

లావోస్‌పై కంబోడియా ప్రతిపాదన

ఉపసంహరించుకున్నట్లు ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

పెకింగ్, జనవరి 22

లావోస్‌పై జరిగే సమావేశం 1954 లో ఇండో చైనాలో జరిగిన జెనివా సమావేశానికి హాజరైన దేశాలకు మాత్రమే పరిమితమై ఉండాలని చైనా సూచనకు ఆమోదసూచకంగా తన 14 రాజ్యాల సమావేశ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నట్లు కంబోడియా రాజ్యాధిపతి ప్రిన్స్ నరోర్డమ్ సిహనౌక్ నేడొక సందేశంలో చౌయన్‌లైకి తెలియజేశారని నవచైనా వార్తాసంస్థ నిన్న తెలియజేసింది

లావోస్‌లో మరోనగరం కమ్యూనిస్టుల వశం

వియెంటియేన్, జనవరి 22

లావోస్‌లోని వామపక్ష సైన్యాలు, గత గురువారం, ఫుకౌన్‌ను ముట్టడించి వశం చేసుకొన్నట్లు, ప్రభుత్వ సైనికులు కొండరు సమీపంలో ఉన్న కొండ ప్రాంతాలకు పారిపోయినట్లు, లావోస్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది

ఫుకౌన్‌కు తూర్పున జార్స్ మైదానంవరకు గల ప్రాంతాలు ఈనెల ప్రారంభంనుండి వామపక్ష సైన్యాల అధీనంలో ఉన్నాయి

ఈ ప్రాంతాలను ప్రభుత్వ సైనికులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వామపక్షాల సైన్యాలు కమ్యూనిస్టు రాజ్యాల సహాయాన్ని పొందుతున్నందుకు ఆ కమ్యూనిస్టురాజ్యాలు లావోస్ పరిస్థితులలో జోక్యం కలిగించుకొంటున్నందుకు లావోస్ ప్రభుత్వం తీవ్రంగా నిరసనను తెలియపఱచింది.

లావోస్ మరో కొరియా కాకూడదు

అమెరికా జనరల్ ఆండ్రూ అభిప్రాయం

వియెంటియేన్, జనవరి 22

లావోస్‌కు అమెరికా చేసే సైనిక సహాయం అధికంగా ఉన్నా, లావోస్‌ను రెండవకొరియాగా మాత్రం చేయటానికి పూనుకోదు' అని అమెరికా నూతన సైనిక నాయకుడు జనరల్ ఆండ్రూ జె. బోయిల్ నిన్న ఇక్కడ అన్నారు.

మితవాద అమెరికా అనుకూల జనరల్ ఫౌమినోసవాన్ ప్రస్తుత అమెరికా సహాయం చాలటంలేదని భావించే పక్షంలో, యీ సహాయాన్ని ఎక్కువచేస్తామని జనరల్ బోయిల్ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

లావోస్ ప్రభుత్వం అంతరంగిక చిక్కులనుంచీ బయటపడేట్లు చేయటమే తమ ఉద్దేశమన్నారు. ప్రస్తుత పరిస్థితి రెండవకొరియా పరిస్థితి స్థాయికి దిగజారిపోకుండా జాగ్రత్త వహిస్తామన్నారు.

అమెరికాకు లావోస్‌లో దురాక్రమణ ఉద్దేశాలు లేవన్నారు. బౌనం ప్రభుత్వానికి అందిస్తున్న ఆయుధాలన్నీ ఆత్మరక్షణకుపయోగించే పాతకాలపు ఆయుధాలేనన్నారు.

శాంతియుతసహజీవన ప్రచారంలో రష్యా ఎత్తుగడ

—— (o): ——

అమెరికా - రష్యాల సంబంధాలు బాగుపడగలవని ఆశించేవారికి ఆశాభంగం

బ్రిటిష్ అతివాద పత్రిక 'డైలీ హెరాల్డ్' సంపాదకీయ వ్యాఖ్య

లండన్, జనవరి 22

"రష్యా ప్రధాని నికితా కృష్చెవ్ అమెరికాతో స్నేహపూర్వక సంభాషణలు జరపగలడని ఆశించే వారికి తీరని ఆశాభంగం కలుగుతుంది'' అని బ్రిటిష్ అతివాద పత్రిక 'డైలీ హెరాల్డ్' సంపాదకీయంలో వ్రాసింది."

"శిఖరాగ్ర సమావేశానికి చేరే మార్గంలో ఉన్న మొదటిమెట్టువద్దకు కూడా ఇంకా మనం చేరలేదు" అన్నది ఆ పత్రిక.

మా స్కోలో కమ్యూనిస్టు అధికార్లతో మాట్లాడుతూ, కృష్చేవ్ భవిష్యత్తులో తీవ్ర పోరాటం జరుగనున్నట్లు చేసిన హెచ్చరికను ప్రస్తావించి, కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తే, "కార్మికులంతా ఆయుధాలు ధరించాలి. వారంతా ఆయుధాలను ధరించి నప్పుడు. రష్యా సహాయంకోసంవారు నిరీక్షించవచ్చు" అని కృష్చేవ్ అన్న మాటలను ఈ సందర్భంలో గుర్తు చేసింది.

కమ్యూనిస్టుల సమావేశంలో కృష్చేవ్ నిర్మొహమాటంగా మాట్లాడాడని వ్యాఖ్యానిస్తూ, ఆ పత్రిక ఇలా అన్నది: శాంతియుత సహజీవనాన్ని రష్యా వాంఛించడంలో ఒక ఎత్తుగడ ఉన్నది. పెట్టుబడిదారీ దేశాలలో కమ్యూనిస్టుల సంస్థల కార్యకలాపాలు, తదితర అభ్యుదయ సంస్థల కార్యకలాపాలు కొనసాగించడానికి దీని వల్ల వీలేర్పడుతుంది. కొత్తగా ప్రపంచంలో శాంతి కోసం బయలు దేరుతున్న సంస్థలను ప్రస్తావించి కృష్చేవ్ వాటికి ఒక హెచ్చరిక చేశారు. ఈ ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలు లేవు. కమ్యూనిస్టు ప్రపంచంలో అణ్వస్త్ర నిరాయుధీకరణకు ఏకపక్షంగా వ్యయత్నాలు చేసేవారిని అణచి వేస్తాము. మాస్కో నుంచి. అంతా భావించినట్లు కొత్తగా ఆశించ దగిన దేమీలేదు అని కృష్చేవ్ హెచ్చరించాడు.

ఆకలినివారణకు ఆహారోత్పత్తి ఒక్కటేమార్గం

—— :(o): ——

సమితి ఆహారసంస్థప్రతినిధి డాక్టర్ రజాక్ సూచన

న్యూఢిల్లీ,జనవరి 22

ప్రపంచాన్ని ఆకలి నుండి విముక్తి చెయ్యడానికి ఆహారోత్పత్తి నధికంచెయ్యటం ఒకటే మార్గమని" సమితి ఆహార వ్యవసాయ సంస్థ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ రజాక్ సిద్దికీ నేడిచ్చట ఆఫ్రికా ఆసియా గ్రామీణ పునర్నిర్మాణ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

వ్యవసాయ విప్లవం తప్ప మరొక విధానం ప్రస్తుతపరిస్థితులలోత్వరగా మార్పు తీసుకురాదు. దీనికి ప్రజలు దేశాలు, జాతీయ అంతర్జాతీయ సంస్థలన్నీ కలసి కృషి చెయ్యాలని ఆయన అన్నారు. యీ శతాబ్ది అంతానికి దాదాపు ప్రపంచ ప్రజలలోని సగభాగం (3000 మిలియన్లు) ఆకలిచేత, సరైన పోషణ లేక బాధపడతారు అని ఆయన అంచనా వేశారు

ఈ శతాబ్ది చివరకు ప్రపంచ జనాభా 600 - 700 మిలియన్లకు పెరుగుతుంది

ఆకాలి మానవులమధ్య అశాంతిని సృష్టించి, ఆత్మగౌరవాన్ని పోగొట్టి తమ్ముతాము హీనపరచుకొనేట్టుచేస్తున్నది అని ఆయన అన్నారు ఆకలినుండి విముక్తిపొంది ప్రజలు తమ రాజకీయ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

జపాను ఎకరానికి ఇండియా కంటె మూడింతలు, నాలింతలు ఎక్కువ ఆహారపదార్థాలను పండిస్తున్నదని ఆయన ఉదహరించారు

కొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలు యూరపుకన్నా త్వరగా ఆహారోత్పత్తిని అధికం చేసుకొనగలవు అని అన్నారు.

ఆహారపదార్థాల మిగులును గురించి ప్రస్తావిస్తూ ఆకలి సమస్యను కొంతవరకుమాత్రమే ఇది పరిష్కరించ గలదన్నారు. ఉత్తర అమెరికాలోని 180 మిలియన్ టన్నుల మిగులు ఆహారం ప్రపంచాని పెరుగుతుంది.

కంతటికి పంచితే రెండు నెలలు మాత్రమె సరిపోతయ్యని ఆయన ఉదహరణగా చూపించారు ప్రతి సంవత్సరం ప్రపంచంలో అధికంగా పండే 10 మిలియన్ టన్నులఆహార పదార్థాలు, 390 లక్షలమంది అవసరాలను మాత్రమే తీర్చగలవన్నారు

ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ ఆకలి విమోచనోద్యమం 3 భాగాలుగా వుందంటూ ఒకటి విద్య సమాచారం అనీ, రెండు పరిశోధన మూడు కార్యాచరణ అనీ ఆయన వివరించారు.

సాగులోనికి తీసుకురాకుండా చాలా ప్రదేశాలు వదలిపేశారు పై సంస్థ నిపుణులొకరు అమెజాన్ లోయలోని 500 మిలియన్ల ఎకరాల పచరపు ఎకరాలు సాగుచేయవచ్చునని తెలియజేశారని ఆయన వెల్లడించారు గంగా, బ్రహ్మపుత్రా నదులమధ్యనున్న 28 మిలియన్ల ఎకరాలను ఉపయోగించవచ్చు. జదిగాక మంచి పంటలను పండించడం, మంచి విత్తనాలను వాడటం. రైతుల పరిసరాలలో మూర్పు తేవడం, అడవులను పచ్చిక బయళ్ళను అధికం చెయ్యడం, పశు సంపదను పెంపొందించడం, చేపల ఉత్పత్తిని పెంచడంద్వారా అధికాహారోత్పత్తిని సాధించవచ్చని ఆయన సూచించారు.

ప్రజాసోషలిస్టు పార్టీకి కఠినపరీక్ష

అశోకమెహతా అభిప్రాయం

అహ్మదాబాదు, జనవరి 21

ప్రస్తుతం ప్రజాసోషలిస్టుపార్టీ పెద్ద సవాలును ఎదుర్కొంటున్నదనీ, వచ్చే 5 సంవత్సరాలలో పార్టీ కార్యకర్తలు జరిపే కృషిపైనే దాని భవితవ్యం ఆధారపడి ఉంటున్నదని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడిక్కడ అన్నారు

వచ్చే 5 సంవత్సరాలలోను పార్టీ చరిత్రాత్మకమైన స్థానాన్ని సాధించడమో లేక చరిత్రలో కలసి పోవడయో జరుగుతుందని ఆయన వివరించారు.

గుజరాతీ పి. యస్ పి 2 రోజుల సమావేశానికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు,

కేవలం కాంగ్రెస్‌ను ఎదుర్కొంటటంవల్లనేకాక, తమ స్వేచ్ఛత్వాని విదలించుకోపడంవల్లనే కార్యకర్తలు పార్టీనిపటిష్టం చేయగలదని ఆయన అన్నారు.

"కాంగ్రెస్ విషయంవదలివేసి మర్చిపొండి మిమ్మల్ని గురించి ప్రజలనుగురించి ఆలోచించండి పార్టీకి, ప్రజలకు ఎంతసేవ చెయ్యగల మన్నవిషయం నిశితంగా ఆలోచించండి" అని ఆయన కార్యకర్తలకు స్పష్టంగా సలహా ఇచ్చారు.

పి. యస్. పి. లోని స్పృహను కాంగ్రెస్ కలిగించజాలదని, 'లోపాలు స్తబ్దత, క్రమశిక్షణా రాహిత్యంవంటి వల్లనేపార్టీకి అపకారంజరుగుతుందనీ ఆయన హెచ్చరించారు.

దేశంలో సామ్యవాద వ్యవస్థను స్థాపించడంలో పార్టీ కార్యకర్తలు ప్రధాన పాత్రను వహించాలని ఆయన అన్నారు. సామ్యవాద వ్యవస్థను స్థాపించాలంటే దేశంలో ఐకమత్యం సాంఘిక, పార్టీకార్యకర్తలు మనస్ఫూర్తిగా, చిత్తశుద్ధితో కృషి చెయ్యటం అవసరమని ఆయన హెచ్చరించారు.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలవల్ల లభించే ప్రయోజనాలు సమిష్టిగా సంఘంలోని ప్రజల కందరికీ చెందాలనీ, సోషలిజం అన్నప్పుడు తన భావం అదేనని ఆయనఅన్నారు.

పంజాబులో నిర్బంధోచిత ప్రాథమిక విద్య అమలు

చండీఘర్, జనవరి 21

ఆరు, ఏడు సంవత్సరాల వయస్కులకు ఈ సంవత్సరం నుంచి నిర్బంధోచిత ప్రాథమిక విద్యా శాసనాన్ని అమలు జరపాలని పంజాబు ప్రభుత్వం నిశ్చయించింది.

అమృత్‌సర్ జిల్లాలో కలసిన్నిది. పాలియాలా జిల్లాలో మాత్రం ఈ శాసనం సంవత్సరం అలస్యంగా అమలులోనికి వస్తుంది.

ఉపాధ్యానము

'ఇదొక చరిత్రాత్మకమైన సంఘటన ఒక పురాణగాథ అంటిరి' అన్నాడు పాలం పోయిన వ్యాఖ్యాత

* * *

40 మణుగుల పూలు

ఈ వ్యాఖ్యాత ప్రకారం 40 మణుగుల పుష్పాలను రాణినిఅభ్యర్థించేందుకు ఉపయోగించాడు

* * *

నెహ్రూకు రంగు

వేదికకు అడ్డంగా కట్టిన కమ్మలమీద కొత్తరంగు నెహ్రూ అరచేతులకు అంటుకోగా ఆయన తన చేతిగుడ్డతో దానినితుడిచేసుకొన్నారు. యీ రంగు ఎలా వచ్చిందా అని నెహ్రూకు ఆశ్చర్యంవేసింది.

* * *

పెద్దవాడు పంత్

మంత్రిమండలి సభ్యులంతా రాణి దంపతులకు పరిచయం చేయబోయే ముందు వరుసగా నిలబడ్డారు జబ్బుతో ఉన్న గోవింద వల్లభ్ పంత్‌కు ఒక ప్రత్యేకకుర్చీ ఏర్పాటు చేశారు. ఆయన కూడా లేచి నిలబడి రాణి దంపతులతో కరస్పర్శ చేశారు

* * *

రేడియో పోకడ

రాణి సన్మాన సందర్భంలో వచ్చిన ఒక అతిథి కారులో ఉన్న రేడియో సెట్టు మాయమైపోయింది.

రాణి దంపతులను సందర్శించడానికి డ్రైవర్లంతా కార్లు వదిలేసి వెళ్లినప్పుడు దానిని ఎవరో తస్కరించారు.

పోలీసులు కూడా తమ స్థానాలు వదిలేసి రాణి దంపతులను సందర్శించడానికే వెళ్ళారు.

జయపూర్ నగరంలో అపూర్వ స్వాగతం

జయపూర్, జనవరి 22

జయపూర్ నగరం ఈ వేళ బ్రిటిష్ రాణి దంపతులకు అపూర్వ స్వాగతం యిచ్చింది నగరం వెలుపలి రాజమహల్ దేవిడినించి నగరంలోని రాజదేవిడీ వరకు వున్న మూడు మైళ్ళ దారిపొడవునా ప్రజలు వేలకు వెలుగాజేరి స్వాగతం యిచ్చారు.

మీర్జా ఇస్మాయిల్ రోడ్డులోని యింద్లీ కప్పలమీద, బాల్కనీల మీద, జనం గుంపులు గుంపులుగా జేరి అజాల గోపాలం స్వాగతం యిచ్చారు రాణి కారులో ఆమె ప్రక్కన జయపూర్ మహారాజా, సాంప్రదాయక రాజరిక దుస్తులు, బంగారు గొలుసులు, హారాలతో సొలంకృతుడై కూర్చొనగా, వేరొక కారులో ఎడింబరో ప్రభువు ప్రక్కన జయపూర్ మహారాణి గాయత్రీదేవి పయనించింది.

రాణి, పరివారసమేతంగా రాజమందిరం చేరి, సింహద్వారం వద్ద కారుదిగుతుండగా జనం సంతోషంతో కరతాళ ధ్వనులు చేశారు.

రాజమందిరం వద్ద పలువురు సర్దారులను, జమీందారీజాగీర్దారులను రాణికి పరిచయం చేస్తున్న దృశ్యం ప్రాచీనకాలపు రాజదర్బారు సన్నివేశాన్ని జ్ఞప్తికి తెచ్చింది.

రాణిదంపతులు మందిరం ప్రవేశిస్తుండగా, రాజమర్యాదల ప్రకారం రజత కలశములు శిరస్సున ధరించిన పరిచారికా జనం అటునిటు ముందు నడవ, రాజదర్బారు కండ్లకు కట్టినట్లు చేశారు.

నగరంలోని రాజ మందిరంలో జయపూరు మహారాజాగారు రాణి దంపతుల గౌరవార్థం యిచ్చిన విందులో సర్దారులు, మంత్రులు ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రిటిష్ రాణి దంపతులకు సంగతే విమానాశ్రయం వద్ద బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు. ముందు ఎదురుగా వేసిన బ్రిటిష్‌రాణి ప్రత్యేక విమానం (నాలు ఇంజన్లది) సరిగా మధ్యాహ్నం, చలికాలపు వెచ్చటి ఎండలో, 12-45 లకు విమానాశ్రయంలో దిగి దిగటంతో జన సందోహం జయ జయ ధ్వనాలు చేసి, స్వాగితం యిచ్చారు

రాణి దంపతులు, జయపూర్, సావాయ్, మధోపూర్‌లలో మూడు రోజులు పర్యటిస్తారు.

రాజస్థాన్ గవర్నరు గురుముఖ్ నిహాల్‌సింగ్ దంపతులు ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా దంపతులు, జయపూర్ మహారాజా దంపతులు, లోహారూ నవాబు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

'దేఖిడు- రాణిని రక్షించుగాక' అనే బ్రిటిష్ జాతీయ గీతము భారత జాతీయగీతం 'జనగణమన బ్యాండు వాయిద్యంలో అలంకృతంగా గవర్నరు గురుముఖ్ నిహాల్‌సింగ్ బ్రిటిష్ రాణినిపైనిక వందన స్వీకార సదనం వద్దకుదారితీశారు. ఉపమపైనికదళం గౌరవ వందనాన్ని రాణి స్వీకరించిన పిమ్మట గవర్నరుగారు రాష్ట్ర మంత్రులను, ఉపమంత్రులను రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తిని ఇతరు అధికారులను రాణికి పరిచయం చేయగారాష్ట్ర ముఖ్యమంత్రి సుఖాడియావారందరినిరాణిభర్త ఫిలిప్పుకు పరిచయం చేశారు. విమానాశ్రయం వద్దకు వచ్చిన కొద్దిమంది బ్రిటిష్ పౌరులనుగూడ రాణి అక్కడ కలుసుకున్నది వారిలోఒకరురాణికి పుష్పగుచ్చం సమర్పించారు అక్కడనుంచి రాణి పరివారశకటసందోహం రాజభవనంవైపుకు బయలుదేరాయి ఒక కారులో బ్రిటిష్ రాణి రాజస్థాన్ గవర్నరులు అసీనులు కాగా మరో కారులో ముఖ్యమంత్రి సుఖాడియా, రాణిభర్త ఫిలిప్పు గారలు కూర్చొగా, మోటారు శకటాలు 7 మైళ్ళరోడ్డున బయలుదేరాయి రాణి పరివార శకటసందోహం రోడ్డు వెంట పోతుండగా, రోడ్డుకు యిరువైపుల అందమైన రాజాస్థానీ దుస్తులు ధరించిన వేలాది ప్రజానీకం నిలబడి సంబరంతోచప్పట్లుకొడుతూ బ్రిటిష్ రాణి సందర్శనోత్సాహాన్ని ప్రకటించారు. దారి పొడవునా రాజస్థాన్ ప్రక్కన అనేక స్వాగత అర్చిలు అమర్చి, నగరమునకు శోభాయమానంగా అలంకరించారు.

వారు రాజభవన్ చేరేవరకు మధ్యాహ్నభోజనం వేళయింది

కౌపలయును

హెచ్. యస్. సి, ఎస్ ఎస్ ఎల్ సి. పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థి విద్యార్థినులకు, పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్స్‌గను అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, వైర్‌లెస్ మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను ఉద్యోగములు చేయుటకు శిక్షణ ఇవ్వబడును. వివరములకు 25 న.పై. పంపవలెను.

A.T. & W.T. COLLEGE,
Pothurivarithota, Guntur-1.

రంజీట్రోఫీ క్రికెట్

కలకత్తా, జనవరి 22

యీ రోజు టీ వేళ ఎంపైర్లు చివరి సారిగా ఆటస్థలాన్ని తనిఖీచేసి యీ వేళ ఆటకొనసాగదని ప్రకటించారు.

* * *

శిక్షణలో పందెం గుర్రం మృతి

మద్రాసు, జనవరి 22

నేటి మధ్యాహ్నం గుర్రం పందెములకు గాను శిక్షణ ఇస్తుండగా 'జొహాన్ ఆరా' అనే గుర్రం నేటి ఉదయం మరణించినది. ఈ గుర్రం జాకీ పేక్‌లాల్‌కు కూడా తీవ్రమైన గాయాలు తగులగా, ఆయనను ఆస్పత్రిలో చేర్చారు.

అమ్మకమునకు

జనరల్ బజారులో ఉన్న ఒక షాపు, ఫర్నిచరు, షాపులో ఉన్న స్టాకు, గుడ్‌విల్‌లతో సహా అమ్మకానికి గలదు. ఎవరి అభరు ఎక్కువగా ఉంటే వారికి ఇవ్వి వేయబడుతుంది. వివరాలకు బాక్సు నెంబరు 3, కేలాఫ్ "ఆంధ్రభూమి"కి వ్రాయండి.

క్రీడాభూమి

ఫతేమైదానంలో క్రికెట్ మ్యాచ్

184 పరుగులకు దక్షిణమండలం జట్టు ఔట్

హైదరాబాదు, జనవరి 22

నిముషానికొక పరుగు చొప్పున దక్షిణమండలంజట్టు భోజనవిరామ సమయానికి నాలువికెట్ల నష్టానికి 120 పరుగులు సాధించింది. ఈవేళ ఆటను 25 000 మంది తిలకించారు. యీరోజు విశేషాలలో టెస్ట్ ఆటగాడు జయసింహతో భోజన విరామ సమయానికిఅవుటుకాకుండా 103 నిముషాలతో నాలుగుబౌండరిలతో51పరుగులు సాధించడం ఒకటి కాని టీ వేళకు ముందే 184 పరుగులుచేసి అంతా అవుటయ్యారు.

స్కోరువివరాలు: దక్షిణమండలం

వెంకటేశ్ -	24
అబిద్ అలి -	6
జయసింహ -	63
కృపాల సింగ్ -	0
గోపీనాథ్ -	31
హబిబ్ అహమ్మద్ -	0
అశోక్ ఆనంద్ -	0
విశ్వనాథ్ -	15
రజ్వి -	26
సుబ్రమణ్యం (నాటవుట్)	0
ప్రభాకరరావు -	0
ఎక్స్ట్రాలు -	19

పాకిస్తాన్ జట్టు 2వ ఇన్నింగ్స్

3వికెట్లు నష్టానికి 72 పరుగులు

ఆ తరువాత పాకిస్తాన్ బ్యాటింగ్ ప్రారంభించి ఆట ముగిసే వేళకు ముందువికెట్ల నష్టానికి 76 పరుగులు చేశారు.

అలిముద్దీన్ -	25
ఇజాజ్ బట్ (నాటవుట్)	44
సయీద్ అహమ్మద్ -	2
జురీక్ -	0
మహమ్మద్ మూనాఫ్ (నాటవుట్)	4
ఎక్స్ట్రాలు -	1

Printed by K. R. Pattabhiram, B.A. at the "Deccan Chronicle Press 36. Sarojini Devi Road. Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

4వ సంయుక్త వారం!

అన్నపూర్ణా వారి

వెలుగు నీడలు

నాగేశ్వరరావు, సావిత్రి, లేలంగి, రంగారావు

దీపక్‌మహల్ ప్యారడైజ్ శ్రీనివాస్-వరంగల్

2 ఆటలు: 6-00, 9-30. — నవయుగ రిలీజ్ —

అత్యంత సంచలయుతమైన కుటుంబిక గాథ....

ఎ. వి. ఎమ్. వారి

* బిందియా *

బలరాజ్‌సాహనీ, పద్మిని, జగదీప్, విజయచౌదరి, డేవిడ్, టిమ్‌ప్రకాశ్, మీనాముంతాజ్.

ప్రభాత్-హైదరాబాద్ అలంకార్-సికిందరాబాద్

3 ఆటలు: 2-45, 6-15, 9-45. 2 ఆటలు: 6-15, 9-45.

- కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్ -

అటార్నీ జనరల్‌గా కెన్నెడి సోదరుడు

వాషింగ్టన్, జనవరి 22

జాన్‌కెన్నెడి సోదరుడైన రాబర్ట్ కెన్నెడి అటార్నీ జనరల్‌గా నియమించబడ్డాడు. ఈ నియామకాన్ని సెనేట్ ఆమోదించింది. ఈ నియామకానికి వ్యతిరేకంగా రిపబ్లికన్ పక్ష సెనేటరు ఒకరే వ్యతిరేకించారు.

జాన్‌కెన్నెడీకి సెనేట్‌లో మొదటి వ్యతిరేకత ఇదే.

మిగిలిన అధికారులందరినీ సెనేట్ ఆమోదించింది.

ఐసెన్‌హోవర్‌కు స్వగ్రామంలో సన్మానం

పెన్సిల్వేనియా, జనవరి 22

ఎనిమిది సంవత్సరాల తర్వాత సామాన్యపౌరునిగా మాజీ అధ్యక్షులు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు యీ చిన్న పట్టణంలోని తన స్వగృహానికి వచ్చిన సందర్భంగా పట్టణపౌరులు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు. ఆ తరువాత ఒక స్థానిక హోటల్లో ఆయన గౌరవార్థం విందు జరిగింది

వాస్‌ఫ్రాన్సిస్కో, జనవరి 22

ఉత్తర కాలిఫోర్నియాలో కమ్యూనిస్టు చర్యలను గురించి విచారణ జరుపుతున్న సమయంలో చెలరేగిన అల్లర్లసందర్భంగా ఒక విద్యార్థిని అరెస్టుచేశారు.

లావోస్ సమస్య

బ్రిటన్ అభిప్రాయం

లండన్, జనవరి 22

లావోస్ సమస్యా పరిష్కారానికి అంతర్జాతీయసంప్రతింపులు జరుగుతున్నా, బ్రిటిష్ అధికారులుమాత్రం లావోస్‌పై పర్యవేక్షకసంఘం పని ప్రారంభిస్తేనే కాని యీ సమస్య పరిష్కారం కాదని విశ్వశిస్తున్నారు.

లావోస్ సంభాషణలు ఆశాజనకంగా లేవని 'గార్డియన్' పత్రిక వ్రాసింది.

ప్రిన్స్ బౌనం ప్రభుత్వాన్ని రష్యన్లుగుర్తిస్తే, పర్యవేక్షకసంఘాన్ని పునరుద్ధరించినందువల్ల కొంత ప్రయోజనం ఉండవచ్చని ఐసెన్‌హోవర్ పదవీ విరమణకు ముందు అన్నాడు. కాని రష్యన్లు ఈ పనిచేసే అవకాశం లేదనికూడా ఆయన అన్నాడు.

ఐసెన్‌హోవరు అభిప్రాయంతో బ్రిటిష్ అధికార్లు ఏకీభవించటం లేదు.

"ఇంకా మాకు ఆశాజనకంగానే ఉన్నది. రష్యా ప్రశ్నలకు ఈ వారాంతంలోగా బ్రిటన్ సమాధానం పంపుతుంది" అని బ్రిటిష్ ఉన్నతాధికారి అన్నాడు.

రష్యాకుకూడా అంగీకారయోగ్యమైన సమాధానాన్ని పంపించేందుకు బ్రిటన్ తన సమాధానాన్ని జాగు చేయడంవల్ల లావోస్ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనటానికి వీలవుతుందనే ఆశిస్తున్నాము.

నేపాలు విద్యార్థుల నిరసనసమ్మె

బట్మండు, జనవరి 21

జనవరి 26న భారత రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా విద్యార్థులుసమ్మె చేయాలని నేపాల్ విద్యార్థి సంఘం నిర్ణయించింది.

భారత ప్రజాసోషలిస్టుపార్టీ జనవరి 15 న నేపాల్ దినంగా పరిగణించినందుకు నిరసనగా నేపాల్ విద్యార్థులీ సమ్మెకు దిగుతున్నారు.